http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శుక్రవారం 25 అక్టోబర్ 2024

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5   వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## అమరావతికి రైల్వే లైన్

- కేంద్ర కేబినెట్ ఆమోదం
- అమరావతికి హైదరాబాద్, చెన్నై, కోల్ కతాతో కనెక్టివిటీ
- 57 కిలోమీటర్ల మేర నూతన రైల్వే లైన్ నిర్మాణం
- కృష్ణా నదిపై 3.2 కిలోమీటర్ల పొడవైన వంతెన నిర్మాణం
- రూ.2,245 కోట్ల వ్యయంతో అనుసంధాన ప్రాజెక్టు

# రైతులకు శుభవార్త



- నేరుగా ఖాతాల్లోకే బోనస్ డబ్బులు..!
- వడ్ల కొనుగోలు, వడ్లకు సంబంధించి రూ.500 బోనస్ పై మంత్రి వర్గ ఉపసంఘం సీఎం రేవంత్ రెడ్డి నివేదిక
- నివేదికలో ధాన్యం కొనుగోళ్లపై బ్యాంకు గ్యారంటీతో పాటు మిల్లింగ్ చార్జీలు పెంచడం వంటి అంశాలు
- మధ్యాహ్న భోజన పథకం, హాస్టల్స్, ఐసీడీఎస్ పథకాల కింద పంపిణీ చేయడానికి సంబంధించిన సన్న బియ్యంపై చర్చ

హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రైతులకు పలు హామీలు ఇచ్చింది. ఇందులో రూ.2 లక్షల వరకు రుణ మాఫీ, రైతు భరోసా, వడ్లకు రూ.500 బోనస్ ఉన్నాయి. ఇందులో రుణ మాఫీ అందరికీ చేయలేదు. ఇక రైతు భరోసా ఇప్పటికీ ఇవ్వలేదు. తాజాగా వడ్ల కొనుగోలు, వడ్లకు సంబంధించి రూ.500 బోనస్ పై మంత్రి వర్గ ఉపసంఘం సీఎం రేవంత్ రెడ్డి నివేదిక ఇవ్వనుంది. నివేదిక సిద్ధమైనట్లు భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. 26వ తేదీన జరగబోయే మంత్రివర్గ సమావేశంలో ఈ నివేదికపై చర్చించనున్నట్లు తెలిసింది. ధాన్యం కొనుగోళ్లపై బ్యాంకు గ్యారంటీతో పాటు మిల్లింగ్ చార్జీలు పెంచడం వంటి అంశాలు నివేదికలో ఉన్నట్లు ఉత్తమ్ చెప్పారు. మధ్యాహ్న - మిగతా3లో

## రుణస్థాయిలను పెంచేందుకు...



2

- వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్ అజయ్ బంగాతో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ భేటీ..
- భవిష్యత్తులో సిఫార్సుల అమలును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి
- పపంచ పబ్లిక్ గూడ్స్ ప్రైవేట్ క్యాపిటల్ భాగస్వామ్యం, ఇంధన భద్రత, బహుపాక్షిక అభివృద్ధి బ్యాంకుల సంస్కరణలకు సంబంధించిన అంశాలపై చర్చ
- 2030 నాటికి ప్రపంచ ప్రజా వస్తువుల కోసం స్థిరమైన రుణస్థాయిలను మూడురెట్లు పెంచేందుకు దోహదం చేయాలి

## ఘట్ కేసర్ నుంచి యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ పొడిగిస్తున్నాం



3

- 90 శాతం రైల్వే లైన్ల విద్యుదీకరణ పూర్తయిందన్న కేంద్రమంత్రి
- వరంగల్‌లో రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి
- రూ.720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులు చేస్తున్నామన్న కేంద్రమంత్రి



## రూ.5.63 కోట్ల సిమ్లా హౌస్.. 4 కేజీల బంగారం

- ప్రియాంక గాంధీ ఆస్తుల వివరాలు
- వయనాడ్ లోక్ సభకు నామినేషన్ దాఖలు చేసిన ప్రియాంక గాంధీ
- రూ.12 కోట్ల విలువైన ఆస్తులను ప్రకటించిన కాంగ్రెస్ నాయకురాలు
- రూ.4.24 కోట్ల చరాస్తులు, రూ.7.74 కోట్ల స్థిరాస్థులు వెల్లడి

2


## ఈసారి చెట్లపై 'హైడ్రా' ఫోకస్

- ఇక హైదరాబాద్ వాసుల ట్రాఫిక్ సమస్యకు చెక్?
- హైదరాబాద్ మహానగర సమస్యలపై హైడ్రా ఫోకస్
- ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్న చెట్ల కొమ్మలను తొలగింపు
- హైడ్రా అధికారులు ఇతర విభాగాలను సమన్వయం చేసుకుని అడుగులు



హైదరాబాద్

హైదరాబాద్ నగర సమస్యలపై ఫోకస్ చేసిన హైడ్రా లిస్టును రెడీ చేసుకుంది. మొదటగా ట్రాఫిక్, డ్రైనేజీ వ్యవస్థపై ఫోకస్ చేసింది. ముఖ్యంగా నగరంలో ట్రాఫిక్ సమస్య రోజు రోజుకు విపరీతంగా పెరిగిపోతోంది. దీనిపై దృష్టి సారించిన హైడ్రా అధికారులు ఇతర విభాగాలను సమన్వయం చేసుకుని అడుగులు వేస్తుంది. ట్రాఫిక్ జామ్‌కు గల కారణాలను తెలుసుకుని జీహెచ్ఎంసీతో కలిసి పని చేస్తోంది. ఇక తాజాగా హైదరాబాద్‌లోని చెట్లు పరిరక్షణతోపాటు ప్రధాన రహదారులు, కాలనీల్లో ప్రమాదకరంగా ఉన్న చెట్లను వెంటనే తొలగించాలని హైడ్రా కమిషనర్ రంగానాథ్ నిర్ణయించారు. ఇందుకు జీహెచ్ఎంసీ, అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు హైడ్రా కార్యాలయంలో సంబంధిత అధికారులతో - మిగతా3లో



## తీవ్ర తుఫానుగా మారిన దానా..

- ఈ రాష్ట్రాలపైనే ఎక్కువ ప్రభావం ఉంటుందన్న ఐఎండీ..
- శుక్రవారం వేకువ జామున తుఫాను తీరం దాటే అవకాశం
- గరిష్ఠంగా 120 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు
- ఒడిశా, పశ్చిమ బెంగాల్‌పై తీవ్ర ప్రభావం
- తీరం దాటక భారీ నుంచి అతిభారీ వర్షాలు

## మూసీ ప్రాజెక్టు ఓ పెద్ద స్కామ్

- మూసీని కాంగ్రెస్ నేతలు ఏటీఎంలా మార్చుకున్నారు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై బండి సంజయ్ హాట్ కామెంట్స్
- పేదల ఇండ్ల కూల్చివేయడాన్ని భారతీయ జనతా పార్టీ పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం
- మూసీ ప్రాజెక్టు పేరిట కాంగ్రెస్ అవినీతికి పాల్పడుతోంది
- వడ్డీల రూపంలో రూ. 10 నెలల్లోనే రూ. 60 వేల కోట్లు కట్టారు
- హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ చేతులెత్తేసింది

హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. మూసీ ప్రాజెక్టు ఓ పెద్ద స్కామ్ అని ఆరోపించారు. మూసీని కాంగ్రెస్ నేతలు ఏటీఎంలా మార్చుకున్నారని విమర్శించారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన బండి సంజయ్.. కాంగ్రెస్ సర్కార్‌పై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో దోపిడీ జరిగితే.. ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో మూసీ పేరుతో దోచుకోవాలని చూస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. ఉద్యోగులకు సరిగ్గా జీతాలు ఇవ్వలేకపోతున్నారు కానీ.. మూసీ కోసం రూ. 1.50 లక్షల కోట్లు ఎక్కడి నుంచి తీసుకువస్తారని నిలదీశారు. మూసీ కోసం అంత అప్పు చేయడం ఎందుకు? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర - మిగతా3లో



## దీపావళిలోపే టపాసులు పేలుతుంది

- గత ప్రభుత్వంలో ధరణి, ఇతర నాలుగైదు కుంభకోణాలు చేశారు
- రెండు రోజుల్లో ఏం జరుగుతుందో మీరే చూస్తారు..
- బావ, బావ మరుదులిద్దరు పబ్లిసిటీతో పబ్బం గడుపుతున్నారు
- ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, ధరణి వంటి సుమారు 8 నుంచి 10 ప్రధాన అంశాల్లో చర్యలు ఉంటాయి
- అన్ని సాక్ష్యాధారాలతో ఫైళ్లు కూడా సిద్ధం చేశాం : మంత్రి పొంగులేటి



# అమరావతికి రైల్వే లైన్

**న్యూఢిల్లీ :** అమరావతి రైల్వే కనెక్టివిటీ ప్రాజెక్టుకు కేంద్ర క్యాబినెట్ పచ్చజెండా ఊపింది. ఏపీ రాజధాని అమరావతి నగరాన్ని హైదరాబాద్, కోల్ కతా, చెన్నై నగరాలకు అనుసంధానం చేసేలా రైల్వే లైన్ నిర్మాణం చేపట్టనున్నారు. రూ.2,245 కోట్ల వ్యయంతో 57 కిలోమీటర్ల మేర నూతన రైల్వే లైన్ నిర్మించనున్నారు. ఈ క్రమంలో కృష్ణా నదిపై 3.2 కిలోమీటర్ల మేర భారీ వంతెనను కూడా నిర్మించనున్నారు. ఈ రైల్వే లైన్ తో అమరావతికి దక్షిణ, మధ్య, ఉత్తర భారతదేశంతో అనుసంధానం ఏర్పడుతుంది. ఈ రైల్వే ప్రాజెక్టుకు మచిలీపట్నం, కృష్ణపట్నం, కాకినాడ పోర్టులను కూడా అనుసంధానించనున్నారు.



అమరావతి 2.0 వర్షన్ నడుస్తోందిప్పుడు. రాజధాని నిర్మాణ పనులను పునఃప్రారంభించారు ముఖ్యమంత్రి చంద్రబాబు. తుళ్లూరు మండలం లింగాయపాలెం–ఉద్దండరాయినిపాలెం వద్ద 160 కోట్ల రూపాయలతో సీఆర్‌డీఏ కోసం జీ+7 బిల్డింగ్ పనులను 2017లో ప్రారంభించారు. దాదాపు ఏడేళ్ల గ్యాప్ తరువాత ఆ ప్రాజెక్ట్ పనులను మళ్లీ ప్రారంభించారు. ఈసారి పనులు ఆగడం కాదు.. టార్గెట్ లోపు పూర్తిచేయాలనే టార్గెట్ కూడా పెట్టారు. ఈ క్రమంలోనే అమరావతి మీదుగా కొత్త రైల్వే లైన్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఎర్రుపాలెం, అమరావతి, నంబూరు మధ్య 57 కిలోమీటర్ల పొడవున కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దాదాపు రూ. 2,245 కోట్లతో రైల్వే లైన్ నిర్మాణానికి నిధులు కేటాయిస్తూ మోదీ సర్కార్ నిర్ణయం తీసుకుంది. అమరావతి ప్రగతికి రైల్వే ద్వారా పనుల వేగాన్ని పెంచింది. ప్రస్తుతం అమరావతికి వెళ్లే రైలు మార్గాన్ని రూపొందించేందుకు భారతీయ రైల్వే సంస్థ వేగంగా అడుగులు వేస్తోంది. ముఖ్యంగా ఎర్రుపాలెం, అమరావతి, నంబూరు మధ్య ప్రాంతాలలో రైలు మార్గానికి అవసరమైన భూమిని సేకరించాలని ఇప్పటికే రైల్వే శాఖ కార్యాచరణ మొదలు పెట్టింది. ఇప్పటికే గుంటూరు జిల్లాలోని 97 గ్రామాలలో భూసేకరణకు నోటిఫికేషన్ ఇవ్వటంతో భూసేకరణలో వేగం పుంజుకోనుంది. కొత్త రైల్వే లైన్ ద్వారా ప్రజలు ఆంధ్రప్రదేశ్‌లోని రాజధాని నగరం అమరావతికి సులభంగా ప్రయాణించేందుకు వీలవుతుంది. కొత్త రైల్వే లైన్లో భాగంగా కృష్ణా నదిపై కృష్ణా నదిపై 3.233 కి.మీ పొడవైన బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నారు. ఈ రైల్వే లైన్ కారణంగా అమరావతికి చెన్నై, కొలకత్తా, హైదరాబాద్, ఢిల్లీ నగరాలతో అనుసంధానం చేయనున్నారు. గుంటూరు, పల్నాడు, కృష్ణా, ఖమ్మం జిల్లాల మీదుగా కొత్త రైలు మార్గాన్ని నిర్మించేందుకు దాదాపు 450 హెక్టార్ల భూమిని వినియోగించుకోనున్నారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూమిని సేకరించటం కోసం దాదాపు 2000 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు అవుతుందని రైల్వే శాఖ ఇది వరకే అంచనా వేసింది. ఈ కొత్త రైల్వే లైన్ లో మొత్తం తొమ్మిది స్టేషన్లు ఉండనున్నాయి. పెద్దాపురం, చిన్నరావులపాలెం, గొట్టిముక్కల, పరిటాల, కొత్తపేట, వడ్డమాను, అమరావతి, తాడికొండ, కొప్పురావురు స్టేషన్లు ఈ రైల్వే లైన్ లో ఉంటాయి. వీటిలో అమరావతిని ప్రధాన స్టేషన్‌గా అభివృద్ధి చేయటానికి రైల్వే నిర్ణయం తీసుకుంది. 2029 నాటికి అమరావతి నగరాన్ని ంఎ నగరంగా సుందరంగా తీర్చిదిద్దాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పించారు. వచ్చే మూడేళ్లలో అమరావతికి రైల్వే ట్రాక్ పూర్తి చేసేందుకు రైలు శాఖ కసరత్తు చేస్తోంది.

# రూ.5.63 కోట్ల సిమ్లా హౌస్.. 4 కేజీల బంగారం

కేరళలోని వయనాడ్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ప్రియాంక గాంధీ తన ఆస్తులను రూ.12 కోట్లుగా ప్రకటించారు. తల్లి సోనియా గాంధీ, సోదరుడు, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేతో కలిసి వచ్చిన ప్రియాంక నిన్న నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తన ఎన్నికల అఫిడవిట్లో ఆస్తుల వివరాలను వెల్లడించారు. నిన్న మొన్నటి వరకూ పార్టీ ప్రచారానికే పరిమితమైన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ తొలిసారిగా క్రియాశీల రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి ఎన్నికల బరిలోకి దిగబోతున్నారు. ఈ మేరకు నామినేషన్ కూడా దాఖలు చేశారు. తల్లి సోనియా గాంధీ, సోదరుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గేతో కలిసి బుధవారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా తన ఎన్నికల అఫిడవిట్‌లో ఆస్తుల వివరాలను ప్రకటించారు. తనకు 12 కోట్ల రూపాయల విలువైన ఆస్తులు ఉన్నట్టు ఎన్నికల అఫిడవిట్‌లో ప్రియాంక వెల్లడించారు. అందులో రూ.4.24 కోట్ల విలువైన చరాస్తులు కాగా, స్థిరాస్తులు రూ.7.74




కోట్లుగా ప్రకటించారు. మూడు బ్యాంకు ఖాతాల్లో వివిధ మొత్తాల్లో డిపాజిట్లు, మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు ఉన్నాయన్నారు. తన భర్త వాద్రా బహుమతిగా ఇచ్చిన హోండా సీఆర్‌వీ కారుతో పాటు రూ.1.15 కోట్ల విలువైన 4,400 గ్రాముల బంగారు నగలు ఉన్నాయని తెలిపారు.

న్యూ ఢిల్లీలోని మెహ్రౌలీ ప్రాంతంలో వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూమి, ఫామ్‌హౌస్ భవనంలో సగం వాటా ఉన్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లాలో తన పేరిట ఓ నివాస భవనం (%హాప్త్రఅఎశ్రీఖ ష్త్రశీబంవ%) ఉందని.. ప్రస్తుతం దాని విలువ రూ.5.63 కోట్లు అని తెలిపారు. ఇక 2023–24 ఆర్థిక సంవత్సరంలో తన మొత్తం ఆదాయం రూ.46.39 లక్షలు తెలిపారు. అద్దెలతో పాటు బ్యాంకులు, ఇతర పెట్టుబడులపై వడ్డీ రూపంలో ఈ ఆదాయాన్ని పొందానని ఆమె వివరించారు. తనపై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు ప్రియాంక తెలిపారు. ఇక తన భర్త రాబర్ట్ వాద్రా ఆస్తుల నికర విలువ సుమారుగా రూ.65.54 కోట్లు అని ప్రియాంక గాంధీ వెల్లడించారు. అందులో రూ.37.9 కోట్లకు పైగా చరాస్తులు కాగా, రూ. 27.64 కోట్లకు పైగా స్థిరాస్తులు అని పేర్కొన్నారు.

ఇటీవలే జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ప్రియాంక గాంధీ సోదరుడైన రాహుల్ గాంధీ రెండు స్థానాల్లో పోటీ చేసిన విషయం తెలిసిందే. రాయ్‌బరేలీ, వయనాడ్ స్థానాల్లో పోటీ చేసి గెలుపొందారు. ఆ తర్వాత రాయ్‌బరేలీని అట్టే పెట్టుకుని వయనాడ్ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో సోదరుడి రాజీనామాతో ఖాళీ అయిన వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి హస్తం పార్టీ ప్రియాంక గాంధీని బరిలోకి దింపింది. ఇక ఈ స్థానానికి ఉప ఎన్నికను (%ఎం–వశ్రీవష్ఱశీఅ%) కేంద్ర ఎన్నికల సంఘం నవంబర్ 13న నిర్వహించనుంది.

# ఎయిర్ ఇండియా, ఇండిగో సహా..
# 80కిపైగా విమానాలకు బాంబు బెదిరింపులు

దేశంలో వరుస బాంబు బెదిరింపులు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా గత పది రోజులుగా ఎయిర్ ఇండియా సహా పలు విమానాలకు వరుస బాంబు బెదిరింపులు రావడం కలకలం సృష్టిస్తోంది. దేశ, విదేశాలకు వెళ్లే వందకుపైగా విమానాలకు ఇప్పటికే ఇలాంటి బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మరో 80కిపైగా విమానాలకు ఎమర్జెన్సీ అలర్ట్ వచ్చింది. ఇండిగో, ఎయిర్ ఇండియా, విస్తారా, ఆకాశా ఎయిర్‌లైన్స్‌కు చెందిన దాదాపు 85 విమానాలకు గురువారం బాంబు బెదిరింపులు వచ్చాయి. ఇందులో 25 ఆకాశా ఎయిర్ ఫ్లైట్స్‌కాగా, 20 ఎయిర్ ఇండియా, 20 ఇండిగో, 20 విస్తారా ఫ్లైట్స్ ఉన్నాయి. సోషల్ మీడియా ద్వారా ఈ బెదిరింపులకు పాల్పడ్డారు. అప్రమత్తమైన అధికారులు ఆయా విమానాల్లో తనిఖీలు చేపట్టారు. కాగా, గత పది రోజుల్లోనే (తాజా బెదిరింపులతో సహా) 250కిపైగా విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. మరోవైపు ఇలాంటి బెదిరింపులపై కేంద్రం తీవ్రంగా స్పందించింది. ఇలాంటి ఘటనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. నిందితులను నో ఫ్లై లిస్టులో చేర్చనున్నట్లు కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.




బాంబు బెదిరింపులతో 600 కోట్ల మేర నష్టం..!

'విమానంలో బాంబు పెట్టాం' అని దుండగులు, ఆకతాయిలు పంపిస్తున్న హెచ్చరికలతో విమానాశ్రయాల్లో హైరానా నెలకొంటున్నది. ఏ విమానానికి బాంబు బెదిరింపు వచ్చినా కచ్చితంగా బాంబు థ్రెట్ అసెస్‌మెంట్ కమిటీ(బీటీఏసీ) ప్రొటోకాల్, అంతర్జాతీయ మార్గదర్శకాల ప్రకారం తనిఖీల ప్రక్రియను చేపట్టాల్సిందే. దీంతో అనేక విమానాలు ఆలస్యమవుతున్నాయి. అప్పటికే ప్రయాణంలో ఉన్న విమానాలను ఉన్నపళంగా వేర్వేరు విమానాశ్రయాలకు దారి మళ్లించాల్సి వస్తున్నది. ఫలితంగా విమానయాన సంస్థలు నష్టపోతున్నాయి. గత తొమ్మిది రోజుల్లో వచ్చిన బాంబు బెదిరింపులకు విమానయాన సంస్థలు దాదాపుగా 600 కోట్లు నష్టపోయి ఉంటాయని గతంలో ఓ విమానయాన సంస్థలో పని చేసిన ఓ అధికారి తెలిపారు. సాధారణంగా ఒక డొమెస్టిక్ విమాన సర్వీసుకు అంతరాయం కలిగితే సగటున రూ.1.5 కోట్లు నష్టం వస్తుందని, అంతర్జాతీయ విమానానికి ఇది దాదాపు రూ.3.5 కోట్ల వరకు ఉండొచ్చనే అంచనాలు ఉన్నాయి.

కఠిన నిబంధనల తీసుకొచ్చే అవకాశం

విమానాలకు వస్తున్న బెదిరింపులన్నీ నకిలీవే. ఇంతకుముందు అడపాదడపా ఇలాంటి బెదిరింపులు వచ్చేవి. ఇవి చాలావరకు ఆకతాయిలు చేసే పనులే అయి ఉండేవి. ఇప్పుడు మాత్రం ఒకేసారి పెద్ద ఎత్తున బెదిరింపులు వస్తుండటంతో కుట్రకోణం ఏమైనా ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీటికి తోడు నవంబరు 1 నుంచి 19 వరకు ఎయిర్ ఇండియా విమానాల్లో ప్రయాణించొద్దని ఖలిస్థానీ ఉగ్రవాది గుర్‌పత్వంత్ సింగ్ హెచ్చరించాడు. దేశంలో విమానయాన రంగానికి ఆటంకం కలిగిస్తున్న బాంబు బెదిరింపులకు అడ్డుకట్ట వేయడం ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. బెదిరింపులకు పాల్పడే వారిని నో ఫ్లై లిస్టులో చేర్చి ఎప్పుడూ విమానాలు ఎక్కకుండా నిషేధించాలని విమానయాన శాఖ భావిస్తున్నది. దీంతో పాటు బెదిరింపులకు పాల్పడిన వారిని వారెంట్ లేకుండా అరెస్టు చేసేలా సప్రెషన్ ఆఫ్ అన్‌లాఫుల్ యాక్ట్స్ అగైనెస్ట్ సేఫ్టీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ యాక్ట్(స్వాస్కా చట్టం)–1982కు సవరణ చేయాలని నిర్ణయం తీసుకుంది.

## రుణస్థాయిలను పెంచేందుకు...

అమెరికా వాషింగ్టన్‌లో ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగాతో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బహుపాక్షిక అభివృద్ధి బ్యాంకుల్లో సంస్కరణల సహా పలు అంశాలపై చర్చించారు. వరల్డ్ బ్యాంక్, ఐఎంఎఫ్ వార్షిక సమావేశాల సందర్భంగా నిర్మలా సీతారామన్, అజయ్ బంగా ప్రపంచ పబ్లిక్ గూడ్స్ ప్రైవేట్ క్యాపిటల్ భాగస్వామ్యం, ఇంధన భద్రత, బహుపాక్షిక అభివృద్ధి బ్యాంకుల సంస్కరణలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ప్రపంచ బ్యాంక్ తరపున భారతదేశం జీ–20 ప్రెసిడెన్సీ సమయంలో బహుపాక్షిక అభివృద్ధి బ్యాంకుల సంస్కరణలపై ఇండిపెండెంట్ ఎక్స్‌పర్ట్ గ్రూప్ సిఫారసులపై సాధించిన పురోగతి కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాన్నారు. భవిష్యత్తులో సిఫార్సుల అమలును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కోరారు. 2023 జీ–20 భారత్ ప్రెసిడెన్సీ ఆధ్వర్యంలో నియమించిన ఇండిపెండెంట్ ఎక్స్‌పర్ట్ గ్రూప్.. బహుపాక్షిక అభివృద్ధి బ్యాంకుల సంస్కరణ కోసం సిఫారసులు చేసింది. పేదరికాన్ని అంతం చేయడం, భాగస్వామ్య శ్రేయస్సును ప్రోత్సహించడం, 2030 నాటికి ప్రపంచ ప్రజా వస్తువుల కోసం స్థిరమైన రుణస్థాయిలను మూడురెట్లు పెంచేందుకు దోహదం చేయాలని.. బహుపాక్షిక అభివృద్ధి బ్యాంకుల ఎజెండాలోని అంశాలకు మద్దతు ఇచ్చేందుకు ఇష్టపడే పెట్టుబడిదారులతో ఉద్దేశపూర్వకంగా పాల్గొనేందుకు అనువైన, వినూత్నమైన ఏర్పాట్లను అనుమతించే మూడో ఫైనాన్సింగ్ మెకానిజం రూపొందించాలని సిఫారసు చేసింది. బ్రెట్టన్ వుడ్స్ వ్యవస్థ 80వ వార్షికోత్సవం సందర్భంగా చర్చించేందుకు ప్రపంచ బ్యాంక్, ఐఎంఎఫ్ సంయుక్తంగా నిర్వహించే కన్సల్టేటివ్ మెకానిజంపై విస్తృత సంప్రదింపుల ప్రక్రియ అవసరమని కేంద్రమంత్రి పేర్కొన్నారు.



## డీజే కన్సోల్ రిపేర్‌కు డబ్బులు ఇవ్వలేదని..
## స్నేహితులతో కలిసి తల్లిని చంపిన వ్యక్తి

**లక్నో:** డీజే కన్సోల్ రిపేర్ కోసం డబ్బులు ఇవ్వని తల్లిపై కుమారుడు ఆగ్రహం వ్యక్తం చేశాడు. తన స్నేహితులతో కలిసి ఆమెను హత్య చేశాడు. దర్యాప్తు జరిపిన పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా నిందితులను గుర్తించారు. మృతురాలి కుమారుడితోపాటు అతడి స్నేహితులైన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. ఢిల్లీ శివారు ప్రాంతమైన ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అక్టోబర్ 4న ఘజియాబాద్‌లోని ట్రోనికా సిటీ ప్రాంతంలో 47 ఏళ్ల మహిళ మృతదేహం ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఆ ప్రాంతానికి చేరుకున్నారు. చిన్న బట్టల ఫ్యాక్టరీలో పనిచేసే సంగీతా త్యాగిగా మృతురాలిని గుర్తించారు. ఆమె హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. కాగా, ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. సంగీతా కుమారుడైన సుధీర్ తన స్నేహితులతో కలిసి తల్లిని హత్య చేసినట్లు దర్యాప్తులో తెలుసుకున్నారు. పలు దోపిడీలు, ఇతర నేరాల్లో నిందితుడిగా ఉన్న అతడు మద్యానికి బానిసయ్యాడని గుర్తించారు. డీజే కార్యాక్రమాల్లో పని చేసే సుధీర్, డీజే కన్సోల్ రిపేర్ కోసం తల్లి సంగీతాను రూ.20,000 అడిగాడని పోలీసులు తెలుసుకున్నారు. అయితే మద్యం తాగుతాడని భావించిన ఆమె డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించిందని చెప్పారు. మరోవైపు అసంతృప్తి చెందిన సుధీర్, అక్టోబర్ 3న బట్టల ఫ్యాక్టరీ వద్దకు వెళ్లాడని, బైక్‌పై తల్లిని ఎక్కించుకుని ఒక ప్రాంతానికి తీసుకెళ్లాడని పోలీస్ అధికారి తెలిపారు. అక్కడ ఉన్న స్నేహితులు అంకిత్, సచిన్ సహాయంతో ఇటుక రాయితో ఆమె తలపై కొట్టి హత్య చేశారని చెప్పారు. మృతదేహాన్ని పడేసి అక్కడి నుంచి పారిపోయారని పోలీసులు వివరించారు. ఈ ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి జైలుకు తరలించినట్లు వెల్లడించారు.



## దీపావళి, ఛట్‌పూజకు 2వేల ప్రత్యేక రైళ్లు..
### వెల్లడించిన రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్

దీపావళి, ఛట్‌పూజ పండుగల సందర్భంగా 2వేల ప్రత్యేక రైళ్లను నడిపించనున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ నిర్ణయంతో రెండులక్షల మంది ప్రయాణికులకు ఎంతో ఊరటనిస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ గురువారం సమావేశమైంది. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.



అనంతరం మంత్రివర్గ నిర్ణయాలను అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వివరించారు. కేబినెట్ రెండు ప్రధాన రైల్వే ప్రాజెక్టులకు ఆమోదముద్ర వేసింది. ఏపీ రాజధాని అమరావతి రైల్వేలైన్‌కు ఆమోదం తెలిపినట్లు కేంద్రమంత్రి తెలిపారు. కృష్ణా నదిపై కొత్తగా 3.2 కిలోమీటర్ల పొడవైన రైల్వే వంతెన నిర్మించనున్నట్లు చెప్పారు. అమరావతిని హైదరాబాద్, చెన్నై, కోల్‌కతా, నాగ్‌పూర్‌తో అనుసంధానించనున్నట్లు తెలిపారు. అలాగే. ఉత్తర బిహార్‌ను ఈశాన్య రాష్ట్రాలతో అనుసంధానించేందుకు నార్కటియాగంజ్ – రక్సాల్, సీతామర్హి, దర్భంగా – సీతామర్హి ముజఫర్‌పూర్ మార్గాన్ని విస్తరించనున్నట్లు తెలిపారు. రూ.4553కోట్ల వ్యయంతో 256 కిలోమీటర్ల మేర డబ్లింగ్ పనులు చేపట్టనున్నారు. ఈ నిర్ణయంతో ఉత్తరప్రదేశ్, ఉత్తర బిహార్‌లకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. అంతరిక్ష రంగంలో స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు రూ.1000కోట్లతో వెంచర్ క్యాపిటల్ ఫండ్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని వివరించారు.

## తీవ్ర తుఫానుగా మారిన దానా..

వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన దానా తీవ్ర తుఫాపై భారత వాతావరణశాఖ కీలక అప్‌డేట్ అందించింది. గడిచిన ఆరుగంటల్లో గంటకు 12 కిలోమీటర్ల వేగంతో వాయువ దిశగా కదులుతూ ఉదయం 8.30 గంటల వరకు పారాదీప్‌కు ఆగ్నేయంగా 210 కిలోమీటర్ల దూరంలో, సాగర్ ద్వీపానికి 310 కిలోమీటర్ల దూరంలో తుఫాను కేంద్రీకృతమైందని భారత వాతావరణశాఖ వెల్లడించింది. ఉత్తర, వాయువ్య దిశగా కదిలి ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాల మధ్యనున్న పూరీ, సాగర్ ద్వీపం మధ్య భితార్కనికా, ధమర దగ్గరలో గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం వేకువ జామున తుఫాను తీరం దాటే అవకాశం ఉందని పేర్కొంది. తీరం దాటే సమయంలో బలమైన ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది. గంటకు 100 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో గరిష్ఠంగా 120 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని చెప్పింది. తుఫాను ప్రభావం ఎక్కువగా ఒడిశా, పశ్చిమ బెంగాల్‌పై ఉంటుందని ఐఎండీ డీజీ డాక్టర్ మృత్యుంజయ్ మోహపాత్ర పేర్కొన్నారు. తుఫాను తీరం దాటాక ఉత్తర వాయువ్య దిశగా కదులుతుందని.. దాని ప్రభావంతో దక్షిణ జార్ఖండ్‌లోనూ వానలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. గురు, శుక్రవారాల్లో జార్ఖండ్‌లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వివరించారు. ఇక తీవ్ర తుఫాను నేపథ్యంలో పూరీ బీచ్‌లో అలలు భారీగా ఎగిసిపడుతున్నాయి. సముద్ర తీర ప్రాంతం నుంచి పర్యాటకులతో పాటు స్థానికులను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. భద్రక్ జిల్లాలో బలమైన గాలులు వీస్తున్నాయి. మరో వైపు తుఫాను నేపథ్యంలో భారత నావికాదళం మానవతా దృక్పథంతో సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధమైంది. నౌకాదళ కమాండ్ ఒడిశా, ఏపీ, పశ్చిమ బెంగాల్ అధికారులతో కలిసి కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నది. నేవీ సహాయ కార్యక్రమాల్లో సహాయం అందించనున్నారు. అలాగే, అవసరమైతే ఆరోగ్య సేవలను అందించనున్నది.

# దీపావళిలోపే టపాసులు పేలుతుంది



**హైదరాబాద్:** మాజీ మంత్రులు, వారి తొత్తులు మూసి వెంట కబ్జాలు చేశారని, అవి ఖాళీ చేపిస్తుంటే పెయిడ్ ఆర్టిస్టులను పెట్టుకుని వారు, వీరు ఏడ్చినట్టు యాక్టింగ్ చేస్తున్నారని, బావ, బావ మరుదులిద్దరు పబ్లిసిటీతో పబ్బం గడుపుతున్నారని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ సందర్బంగా గురువారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. పబ్బం గడుపుకోవడానికి మూసి పేరిట రాజకీయం చేస్తున్నారని, తప్పు చేస్తే ఉపేక్షించమని, తప్పు చేయకుండా అరెస్ట్ చేయడం తమ ప్రభుత్వ ఉద్దేశం కాదని అన్నారు. గత ప్రభుత్వంలో చట్టాలు ఉల్లంఘించి చేసిన పనుల రికార్డులు సిద్ధం చేశామని, తప్పులు చేసి ఇంకా గుసా ఇస్తున్నారని మండిపడ్డారు. వాస్తవాలు ప్రజలకు చెప్పాలన్నదే తమ ఉద్దేశ్యమని, రెండు రోజుల్లో ఏం జరుగుతుందో మీరే చూస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాగా దీపావళికి ముందే రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజకీయ బాంబు పేల్చారు. దక్షిణకొరియా రాజధాని సియోల్‌లో హాన్ నది పునరుజ్జీవనంపై అధ్యయనానికి వెళ్లిన పొంగులేటి అక్కడ ఓ తెలుగు చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకట్రెండు రోజుల్లో పొలిటికల్ బాంబులు పేలబోతున్నాయని.. ప్రధాన నేతలకు పెద్ద షాక్ ఇవ్వబోతున్నట్లు చెప్పారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, ధరణి వంటి సుమారు 8 నుంచి 10 ప్రధాన అంశాల్లో చర్యలు ఉంటాయన్నారు. ఇందుకు సంబంధించి అన్ని సాక్ష్యాధారాలతో ఫైళ్లు కూడా సిద్ధం చేశామని తెలిపారు. సియోల్ నుంచి హైదరాబాద్ చేరేలోపే ఈ చర్యలు ప్రారంభమవుతాయన్నారు. ఇది కక్ష్యసాధింపు కాదని.. పూర్తి ఆధారాలతో సర్కారు చర్యలు తీసుకోబోతోందని స్పష్టం చేశారు. తప్పు చేసింది ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి విచారణ దాదాపు పూర్తయిందని, మొత్తానికి ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, ధరణి అంశాలు ట్రాక్‌లో ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడ్డాక ఎలాంటి చర్యలు లేవని ప్రజలు భావించవద్దని, వారు కోరుకునే విధంగా పూర్తి ఆధారాలతో ముందుకు రాబోతున్నామని వెల్లడించారు.

గత ప్రభుత్వంలో ధరణి అనే భూతాన్ని తెచ్చి రైతులను ఇబ్బంది పెట్టారని, విదేశీ కంపెనీలకు కోట్ల భూములను తాకట్టు పెట్టారని, ధరణి పేరుతో ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ వచ్చాక ధరణిని బంగాళా ఖాతంలో వేస్తాం అని చెప్పామని... చెప్పినట్లుగానే దరణిని మారుస్తున్నామని అన్నారు. విదేశీ కంపెనీ కబంధహస్తాల నుంచి కేంద్రంలోని ఎన్ఐసికి అప్పగిస్తున్నామన్నారు. 2024 కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకు వస్తున్నామని, 15 దేశాల్లోని మంచి రెవెన్యూ అంశాలను తీసుకుని డ్రాఫ్ట్ తయారు చేశామని చెప్పారు. ఇప్పటికే డ్రాఫ్ట్ కు తుది మెరుగులు దిద్దామన్నారు. డిసెంబర్ నుంచి కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని అమలులోకి తెస్తామన్నారు. ధరణిలోని 36 మ్యాడుల్స్ తొలగించి సింగిల్ డిజిట్‌లో మ్యాడుల్ తెస్తున్నామని, పార్ట్ బి లోని 13 లక్షల ఎకరాల సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం పెద్దలు తమ తొత్తులకు ఇచ్చిన ప్రభుత్వ భూములను వెలికి తీస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. సియోల్ నగరంలో హాన్ నది సందర్శన : దక్షిణ కొరియాలో గత నాలుగు రోజులుగా తెలంగాణ రాష్ట్ర మంత్రులు పర్యటిస్తున్నారు. అధికారులు ఆ దేశ రాజధాని సియోల్‌లో ముఖ్యమైన హాన్ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్?ను ఇటీవల సందర్శించారు. అక్కడ కాలుష్యంలో ఉన్న హాన్ నదిని దక్షిణ కొరియా శుభ్రపరచి మంచి నీటి సరస్సుగా పునరుద్ధించింది. ప్రక్షాళన తర్వాత హాన్ నది ఇప్పుడు సియోల్ నగరానికి ఒక ముఖ్యమైన పర్యాటక కేంద్రంగా, జల వనరుగా ఏర్పడింది. ఈ క్రమంలో హాన్ నదిని గమనించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దశల వారీగా మూసీ ప్రక్షాళన చేసి తీరతామని, పరీవాహకంలో నివసించే ప్రతి పేదవాడికీ న్యాయం చేస్తామని తెలిపారు.

# పత్తికి మద్దతు ధర ఇవ్వకపోతే.. బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీ వెంట పడుతాం

**ఆదిలాబాద్ :** గుజరాత్‌లో పత్తికి మద్దతు ధర ఇచ్చినట్టే.. తెలంగాణలో పండించిన పత్తికి కూడా మద్దతు ధర ఇవ్వాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పత్తికి మద్దతు ధర ఇవ్వకపోతే స్థానికంగా ఉన్న బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే వెంట పడుతాం.. వదిలిపెట్టం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఆదిలాబాద్ జిల్లాలోని రామ్‌లీలా మైదానంలో ఏర్పాటు చేసిన రైతు పోరుబాట మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఒక్క కాంగ్రెసోళ్లే మోసగాళ్లు కాదు.. అంతకంటే పెద్ద మోసగాళ్లు బీజేపోళ్లు కూడా. కాంగ్రెస్, బీజేపీ వేర్వేరు కాదు.. దొందు దొందే. ఇక్కడ బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే ఉన్నారు. గుజరాత్‌లో పత్తి పండించే రైతు రైతు.. కానీ ఆదిలాబాద్‌లో పత్తి పండించే రైతు రైతు కాదా..? గుజరాత్‌లో పత్తికి రూ. 8800 మద్దతు ధర ఇస్తున్నారు. మన తెలంగాణ ఆదిలాబాద్‌లో సీసీఐ ద్వారా రేపట్నుంచి కొనుగోళు ప్రారంభమవుతాయట. గుజరాత్‌లో ఇచ్చినట్టు ఇక్కడ కూడా మద్దతు ధర ఇవ్వకుంటే బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే వెంటపడుతాం.. వదిలిపెట్టం. గుజరాత్‌కు ఒక నీతి.. తెలంగాణకు ఒక నీతి ఉంటుందా..? గుజరాత్ పత్తి కంటే మన పత్తి క్వాలిటీ ఉంటుంది. ఏపీ, మహారాష్ట్ర, గుజరాత్ కంటే మీ దగ్గర క్వాలిటీ పత్తి పండుతుంది.. తప్పకుండా దీన్ని బ్రాండింగ్ చేసి ప్రమోట్ చేయండి.. పరిశ్రమలు వస్తే రైతులకు లాభం జరుగుతదని మా హయాంలో ఇతర రాష్ట్రాల అధికారులు చెప్పారు. పత్తి రైతులకు మద్దతు ధర ఇవ్వాలి. రైతుబంధు, రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మీద కొట్లాడినట్టే.. బీజేపీ వెంట పడుతామని కేటీఆర్ తేల్చిచెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయాలి..

మాకు ఓట్లేసి గెలిపిస్తే.. స్థానికంగా ఉన్న సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను ప్రారంభిస్తామని బీజేపీ నేతలు చెప్పారు. మోదీ, అమిత్ షా, ఇప్పుడున్న ఎంపీ మాటిచ్చారు. ఇంతవరకు ఏం లేదు. ఢిల్లీలో జుమ్లా ప్రధాని.. హైదరాబాద్ గల్లీలో హౌలా సీఎం ఉన్నారు. పంచాయతీ, జిల్లా పరిషత్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెసోళ్లు చెప్పారు. బీసీ సబ్ ప్లాన్ కింద ఏడాదికి రూ. 20 వేల కోట్ల చొప్పున ఇస్తామన్నారు. మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, మహిళా, యువజన, విద్యార్థి డిక్లరేషన్ అని చెప్పి అందర్నీ మోసం చేశారు. ఇంకా మూడేండ్ల సమయం ఉంది. ఈ మూడేండ్లు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

**బోనస్‌పై ప్రభుత్వాన్ని నిలదీద్దాం..**

రైతుల కల్లాల వద్దకు మనమే పోదాం.. అక్కడ రైతులతో మాట్లాడి బోనస్‌పై ప్రభుత్వాన్ని నిలదీద్దాం. పత్తి కేంద్రాల వద్ద బీజేపీ నేతలను నిలదీద్దాం. బీఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితినే కాదు.. భారత రైతు సమితి కూడా. రైతుల పక్షాన ఉండి గట్టిగా పోరాడుతాం. ఈ ప్రభుత్వానికి సంవత్సరీకం కూడా పెట్టేది ఉంది. ఇప్పుడే మొదలైంది పోరాటం. తొలిమాసిక పెట్టే రోజు వస్తది. ఈ రోజు అద్భుతంగా రైతన్న కోసం జోగు రామన్న కదిలిండు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బ్రహ్మాండంగా కదులుతాం.. కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేదాకా వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.



**సింగరేణి మీద అదానీ కన్ను.. కేటీఆర్ కీలక వ్యాఖ్యలు**

సింగరేణి మీద అదానీ కన్ను ఉన్నదని, ఈ దొంగల నుంచి తెలంగాణను కాపాడుకోవాలంటే మనకు ఉన్న ఒకే ఒక్క శక్తి కేసీఆర్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణను సాధించిన కేసీఆర్ నాయకత్వంలో నడుద్దాం.. ఈ దొంగల చేతి నుంచి రాష్ట్రాన్ని రక్షించుకుందామని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

నల్లగొండ జిల్లా రామన్నపేటలో అదానీ కొత్త సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు విషయంలో నిన్న ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. రామన్నపేట రైతులు, ప్రజలందరూ వేలాదిగా తరలివచ్చి, భారీ ర్యాలీ తీసి.. ఈ కాలుష్య పరిశ్రమ మాకొద్దు.. అదానీ ఫ్యాక్టరీ మాకొద్దు అని నినదించారు. స్థానికంగా ఉన్న సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను కూడా అదానీకి కట్టబెడుతారు. బెల్లంపల్లి దేవాపూర్‌లోని ఓరియంటల్ ఫ్యాక్టరీ మీద కూడా అదానీ కన్ను పడ్డది. దాన్ని అదానీ కొనబోతున్నాడు. దాన్ని బుక్క పెడుతడు. ఇక ఆదిలాబాద్ సీసీఐ తర్వాత సింగరేణిని కూడా బుక్క పెడుతడు. సింగరేణి మీద కూడా అదానీ కన్ను ఉన్నది అని కేటీఆర్ తెలిపారు.

ఈ కాంగ్రెసోళ్లు, బీజేపీళ్లు తోడు దొంగలు. మోదీని రాహుల్ గాంధీ దొంగ అంటడు. మోదీని బడేబాయ్ అని రేవంత్ అంటడు. అదానీ మోసగాడు అని రాహుల్ అంటడు.. రేవంత్ రెడ్డి అదానీ మా దోస్తు అని అంటడు. వీళ్లంతా దందాలు చేసి.. రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. కాంగ్రెస్, బీజేపీ దొంగల నుంచి తెలంగాణను కాపాడుకోవాలంటే మనకు ఉన్న ఒకే ఒక్క శక్తి కేసీఆర్ తప్ప ఇంకెవరు దిక్కులేరు. ఎప్పటికైనా ఎన్నటికైనా ఈ రాష్ట్ర రైతాంగానికి, యువతకు, ఆడబిడ్డలకు, వృద్ధులకు శ్రీరామ రక్ష కేసీఆర్ నాయకత్వమే. బీఆర్ఎస్ పార్టీనే అండగా ఉటుంది. ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణను సాధించిన కేసీఆర్ నాయకత్వంలో నడుద్దాం.. తెలంగాణను మళ్లీ పట్టాలెక్కిదాం.. ఈ దొంగల చేతి నుంచి రాష్ట్రాన్ని రక్షించుకుందాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

**కాంగ్రెస్ లుచ్చాగాళ్లకు ఓట్లేయొద్దని మహారాష్ట్రలో చెప్పండి : కేటీఆర్**

పొరుగున ఉన్న మహారాష్ట్రలో ఈ నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ లుచ్చగాళ్లకు ఓటేయొద్దని మహారాష్ట్రలో ఉన్న బంధువులకు, దోస్తులకు గట్టిగా చెప్పండి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. ఆదిలాబాద్ జిల్లాలోని రామ్‌లీలా మైదానంలో ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. నవంబర్‌లో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఆదిలాబాద్ వాళ్లకు అక్కడ చుట్టాలు, దోస్తులు ఉంటారు. కాంగ్రెస్ లుచ్చగాళ్ల సంగతి వారికి తెలియజెప్పండి.. మేం మోసం పోయాం.. మీరు మోసపోకండి అని చెప్పండి. రైతు భరోసా, తులం బంగారం, పెన్షన్లు, స్కూటీలు అని కథలు చెప్పి ఓట్లు వేయించుకుని మోసం చేశారు. ఈ కాంగ్రెస్ లుచ్చగాళ్లకు ఓట్లేస్తే మళ్లా మోసం జరుగుతదని గట్టిగా చెప్పాలని కేటీఆర్ సూచించారు. ఈ పోరాటం ఈ రోజుతో ఆగిపోయేది కాదు. ఈ ఆదిలాబాద్ ఆనాడు తెలంగాణ ఉద్యమంలో ముందుంది. బోరాజ్ చెక్ పోస్టు వద్ద వంటావార్పు చేస్తే నేనొచ్చాను. ఇవాళ ఆదిలాబాద్‌లో అగ్గి రాజుకుంది. ముఖ్రా కే గ్రామం వద్ద ఆగి సర్పంచ్ మీనాక్షిని పలుకరించాను. రైతులంతా కలిసి పోస్టు కార్డులు కొన్నారు. నీ లుచ్చా మాటలు విని మోసపోయాం. రైతు రుణమాఫీ, రైతుభరోసా, పెన్షన్, తులం బంగారం, స్కూ.. ఎక్కడికి పోయినయ్.. ఎప్పుడు ఇస్తావని రాహుల్ గాంధీకి ఉత్తరం రాశారు. ఆనాడు ఉగ్గుపాలతోనే ఉద్యమాలు నేర్పిన గడ్డ ఆదిలాబాద్.. కుమ్రం భీం పుట్టిన ఈ డ్డలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే రోజు వస్తదని కేటీఆర్ అన్నారు. రుయ్యాడ గ్రామంలో రైతుల మీద కేసులు పెట్టారని తెలిసింది. రుణమాఫీ మోసాన్ని నిరసిస్తూ దిష్టిబమ్మ కాలపెడితే కేసులు పెట్టారు. వాళ్లను జైల్లో పెడుతారట.. రైతులు బాధపడాల్సిన అవసరం లేదు. మీ కోసం మేం జైలుకు వెళ్తాం.. మీరు ఇదే విధంగా మాకు శక్తినివ్వండి.. కాంగ్రెస్ నాయకులతో మేం కొట్లాడుతాం.. కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమంలో కొట్లాడినట్టే రేపు కూడా పోరాడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# రైతులకు శుభవార్త

-మొదటిపేజీ తరువాయి

భోజన పథకం, హాస్టల్స్, ఐసీడీఎస్ పథకాల కింద పంపిణీ చేయడానికి సంబంధించిన సన్న బియ్యంపై చర్చించినట్లు వివరించారు. మిల్లర్లతో పలు దఫాలుగా సమావేశమై నివేదిక తయారు చేసినట్లు పేర్కొన్నారు.

రూ.500 బోనస్ డబ్బులు నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించి ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు ఈ కుబేర్ ప్లాట్‌ఫామ్ ద్వారా బోనస్ డబ్బులు జమ చేయనున్నారు. కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇవ్వగా.. ప్రస్తుతం సన్న వడ్లకు మాత్రమే రూ.500 ఇవ్వనున్నట్లు పేర్కొంది. బీజేపీ, బీఆర్ఎస్ మాత్రం అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయి. అంతే కాదు రైతు రుణ మాఫీ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. రుణ మాఫీ కాలేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గుర్తు చేశాయి. రుణ మాఫీపై సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం ప్రకటన చేయాలని.. ఎప్పటిలోగా రుణ మాఫీ చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశాయి. వర్షాకాలం సీజన్ ముగుస్తున్నా రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో ఎప్పుడు జమ చేస్తారో చెప్పాలన్నారు. హామీలు ఇవ్వడమే కాదు అమలు కూడా చేయాలని చురకలు అంటిస్తున్నాయి.



## మూసీ ప్రాజెక్టు ఓ పెద్ద స్కామ్



-మొదటిపేజీ తరువాయి

మంత్రి ప్రశ్నించారు. మూసీ నది సుందరీకరణ కోసం లక్షన్నర కోట్లు అప్పు చేస్తే ఆ భారం ఎవరిపై పడుతుందని కాంగ్రెస్ సర్కార్‌ను బండి సంజయ్ నిలదీశారు. ఇప్పటికే రాష్ట్ర పరిస్థితి దారుణంగా ఉందన్నారు. వడ్డీల రూపంలో రూ. 10 నెలల్లోనే రూ. 60 వేల కోట్లు కట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ చేతులెత్తేసిందని విమర్శించారు. మూసీ ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదని చెబుతూనే.. కాంగ్రెస్ దోపిడీకి, పేదల ఇళ్ల కూల్చివేతలకు తాము వ్యతిరేకం అని బండి సంజయ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ తీరుకు నిరసనగా శుక్రవారం నాడు ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తామని ప్రకటించారు కేంద్ర మంత్రి.

మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇళ్లను కూల్చివేయడాన్ని నిరసిస్తూ బీజేపీ నాయకత్వంలో శుక్రవారం నాడు మహాధర్నా చేపట్టనున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడి నాయకత్వంలో ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొననున్నట్లు సమాచారం. మూసీ సుందరీకరణ పేరుతో ప్రజల ఇళ్లను కూల్చొద్దని డిమాండ్ చేస్తోంది బీజేపీ. అదే సమయంలో మూసీ ప్రాజెక్టు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ దోపిడీకి పాల్పడుతోందని ఆరోపిస్తున్నారు ఆ పార్టీ నేతలు.

మూసీ సుందరీకరణ పేరుతో పాలకులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం నిధులు ఖర్చు చేస్తున్నారే తప్ప మూసీ పరిస్థితి ఏ మాత్రం మారలేదని విమర్శించారు. గత పాలకులు లక్ష కోట్ల రూపాయలకుపైగా అప్పు చేసి కాళేశ్వరం ప్రాజెక్టును ఏటీఎంలా వాడుకుంటే, ఇప్పుడు కాంగ్రెస్ పాలకులు 'మూసీ పునరుజ్జీవం' పేరుతో మరో లక్షన్నర కోట్లు అప్పు చేసి ఏటీఎం మాదిరిగా వాడుకోవాలని చూస్తుండటం బాధాకరం. ఈ అప్పుల భారమంతా వివిధ రకాల పన్నుల రూపంలో ప్రజలపై భారం పడుతుంది. దేశంలోనే అత్యధికంగా అప్పుల్లో ఉన్నది తెలంగాణ వాసులే. రాష్ట్రంలో ఒక్కో కుటుంబంపై సగటున రూ.1,29,599 అప్పు ఉంది. జాతీయ సగటు కంటే రూ.40 వేలు ఎక్కువ. రాష్ట్రంలో దాదాపు 92 శాతం కుటుంబాలు అప్పుల్లోనే ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ మూసీ బాధితుల పక్షాన రేపు (ఈనెల 25న) ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతున్నా. మూసీ బాధితులు, ప్రజలు పెద్దఎత్తున మహాధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని విజ&ఝప్తి చేస్తున్నామని అన్నారు. .

## ఘట్ కేసర్ నుంచి యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ పొడిగిస్తున్నాం



ఘట్ కేసర్ నుంచి యాదాద్రి వరకు ఎంఎంటీఎస్‌ను పొడిగించాలని నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. రైల్వే జీఎం అరుణ్ కుమార్‌తో తెలంగాణ ఎంపీల సమావేశం అనంతరం రైల్ నిలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 90 శాతం రైల్వే లైన్ల విద్యుదీకరణ పూర్తయిందన్నారు. వరంగల్‌లో రూ.650 కోట్లతో రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇదివరకు ఎన్నడూ లేనివిధంగా దక్షిణ మధ్య రైల్వే బడ్జెట్‌ను పెంచినట్లు చెప్పారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 5 వందే భారత్ రైళ్లను ఉన్నాయని కేంద్రమంత్రి తెలిపారు. మరిన్ని రైళ్లను తీసుకువస్తామన్నారు. రూ.720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులను చేస్తున్నామని, వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి అవి పూర్తవుతాయని తెలిపారు. యాదాద్రి వరకు ఎంఎంటీఎస్‌ను పొడిగించాలని నిర్ణయం తీసుకున్నామని, ఇందుకు రూ.650 కోట్లు అవసరం అవుతాయన్నారు. ప్రస్తుతం ఘట్‌కేసర్ వరకు ఎంఎంటీఎస్ రైలు సేవలు ఉన్నాయని, దీనిని యాదాద్రి వరకు విస్తరిస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం సహకరించకపోయినా ఎంఎంటీఎస్ సేవలను పొడిగిస్తామన్నారు.

## ఈసారి చెట్లపై 'హైడ్రా' ఫోకస్

-మొదటిపేజీ తరువాయి

సమీక్షించారు. జీహెచ్ఎంసీ, హైడ్రా, అటవీశాఖ అధికారులతో జోన్ల వారీగా ఒక బృందాన్ని ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలో చెట్ల పరిస్థితిపై సర్వే చేయాలని సూచించారు. ఎండిపోయి కూలడానికి సిద్ధంగా ఉన్న చెట్లను వెంటనే తొలగించాలని, ట్రీ ట్రాన్స్ ప్లాంటేషన్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని రంగనాథ్ అధికారులను ఆదేశించారు. అలాగే వాల్టా చట్టం అమలు తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. శాస్త్రీయ విధానంలో చెట్ల పరిరక్షణ : ట్రాఫిక్‌కు ఇబ్బందికరంగా మారుతున్న చెట్ల కొమ్మలను తొలగించాలని, ఇంకా ఇబ్బందిగా ఉంటే ఆ చెట్లను ట్రాన్స్ లోకేట్ చేయాలని సూచించారు. విద్యుత్ తీగలు తగులుతున్నాయని, అశాస్త్రీయంగా చెట్ల కొమ్మలను నరకడం చేయవద్దని అధికారులకు రంగనాథ్ ఆదేశించారు. వాహనాలకు కొమ్మలు తగులుతున్నాయని చెట్లకు ఒకవైపే నరకడం వల్ల చెట్టు బ్యాలెన్స్ కోల్పోయి చిన్నగాలి వానకే కూలిపోతున్నాయన్నారు. ఈ విషయంలో శాస్త్రీయ విధానాలను అనుసరించి చెట్ల పరిరక్షణ కోసం పాటుపడాలని రంగనాథ్ అధికారులకు సూచించారు.

**హైడ్రా నోటీసులతో బిజీ**

హైడ్రా స్పీడ్ తగ్గిందా లేక తెర వెనుక పని చేసుకుంటూ పోతోందా? రెండు వారాలుగా హైదరాబాద్‌లో హైడ్రా ఎందుకు సైలెంట్ అయ్యింది? నగరంలో అక్రమ కట్టడాల మాటేంటి? ఇలా రకరకాల ప్రశ్నలు చాలా మందిని వెంటాడుతున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకొచ్చింది హైడ్రా వ్యవస్థ. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ పేరుతో వచ్చింది. మొదట్లో యమ దూకుడు ప్రదర్శించింది. ఆ తర్వాత మెల్ల మెల్లగా సైలెంట్ అయిపోయింది. ఇందుకు కారణమేంటి? హైడ్రా తన చర్యలను వేగవంతం చేస్తోంది. ఇప్పటివరకు కూల్చిన వ్యర్థాలను తొలగించిన నిర్మాణదారుణలకు నోటీసులు ఇచ్చింది. రెండు నెలల కిందట అంటే ఆగస్టు 14న నిజాంపేట్ ఎర్రకుంట చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన ఐదు అంతస్తుల భవనాలను మూడింటిని నేల కూల్చింది. హైడ్రా తన పని తాను చేసుకుపోయింది.వ్యర్థాల్లో ఉన్న ఐరన్‌ను తీసుకెళ్లారు. వ్యర్థాలను అక్కడే వదిలేసి సైలెంట్ అయ్యారు నిర్మాణదారులైన బిల్డర్లు. ఈ వ్యవహారంపై హైడ్రా దృష్టి పెట్టింది. కూల్చిన వ్యర్థాలను తొలగించాలంటూ నోటీసులు జారీ చేసింది. ప్రస్తుతం ఎర్రకుంట చెరువులో ఉన్న వ్యర్థాలను తొలగిస్తోంది హైడ్రా. దీంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు నాలాలపై హైడ్రా దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. రీసెంట్‌గా సిటీలో వర్షం పడినప్పుడు పలు ప్రాంతాలను పరిశీలించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. నాలాలను పరిశీలించారు.. వాటిలో చాలా వరకు చెత్త చెదారంతో మూసుకుపోయాయి. దానిపై అక్రమ షాపులు వెలిశాయి.అలాగే ట్రాఫిక్ జామ్ అవుతున్న ఏరియాల్లో ఫుట్‌పాత్‌లపై ఫోకస్ చేసినట్టు తెలుస్తోంది.

## సంపాదకీయం

# ఆదరణలేని తోలుబొమ్మలాట

సినిమాలు, టి.వి.లు లేని రోజుల్లో వృత్తి కళాకారుల ప్రదర్శనలకు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. అలిసి పోయిన పల్లె ప్రజలకు జానపదుల ప్రదర్శనలు సేదతీర్చేవి. గ్రామాల్లో జానపద కళాకారులు వివిధ రకాలైన ప్రదర్శనలు ఇచ్చేవారు. ముందు తరాలవి శ్రమైక జీవన విధానం. కష్టజీవులే ఎక్కువ మంది. రోజంతా కాయకష్టం చేసి ఇళ్లకు చేరిన వారి అలసట తీర్చి వారికి సాంత్వన చేకూర్చే కళా రూపాలే జనపదాలు. అలాంటి వాటిలో తోలు బొమ్మలాట ప్రధాన మైనది.తోలు బొమ్మలాట ఒక జానపద కళారూపం. తాను స్వయంగా అనుకరించలేని జానపదుడు కావ్యాల్లోనూ, పురాణాల్లోను వర్ణింపబడిన పాత్రల ఆహార్య విశేషాలను స్వయంగా సృష్టించు కున్నాడు. తన భాషతో ఆ మూగ చిత్రాలకు ప్రాణం పోశాడు. రకరకాల విన్యాసాలను వాటి చేత చేయించాడు. తాను స్వయంగా వెనుకనుండి ఈ పాత్రలను కదిలించాడు. కదులుతున్న ఆ జీవంలేని బొమ్మలతో జీవ నిబద్ధమైన ఒక దృశ్యాన్ని ప్రదర్శించడం లోనే జానపదుడి కళాత్మకత దాగి ఉంది. సుసంపన్న మైన హిందూ ఇతిహాసాలను తెర మీదకి తెచ్చిన ఒక గొప్ప ప్రక్రియ తోలు బొమ్మలాట. ఒక సామూహిక సంగీత, నాట్య ప్రదర్శన కళారూపమైన తోలు బొమ్మలాట, జానపదుని మొదటి రంగస్థల ప్రదర్శన కళారూపాన్ని గుర్తించ వచ్చు.పూర్వం రాజాస్థానాల లోని పండితులు తమ ప్రభువులను సంతోష పెట్టడానికి బొమ్మలను తయారు చేసి మానవులుగా నటింపచేస్తే సృజనాత్మకంగా ఉంటుందని భావించి తోలు బొమ్మలను తయారుచేసి, తెల్లటి పంచెను తెరగా అమర్చి, దానిపైన దీపం కాంతిలో బొమ్మల నీడలను పడేటట్లు చేసి బొమ్మలాటను ప్రదర్శించేవారు. ఈ విధంగా తోలు బొమ్మలాట పుట్టిందని, ఈ ఆట పండితుల చేత మెరుగులు దిద్దుకున్నదని, చెప్పడానికి అమర కోశం లోని శ్లోకాలను నిదర్శనంగా పేర్కొనవచ్చు.మహా భారతంలో తోలు బొమ్మలాట ప్రస్తావన ఉంది. భగవద్గీతలో సత్త్వ, తమో, రజో గుణాలు మూడు దారాలని, అవి పరమాత్ముని చేత మానవ జీవన గమనంలో లాగబడు తుంటాయని చెప్పబడింది. మానవుడు బొమ్మ అయితే అతనికున్న సూత్రాలు ఈ మూడు గుణాలు. ఆడించేవాడు జగన్నాటక సూత్రధారి అన్న అర్థంలో ఉన్న ఈ భాగం తోలు బొమ్మలాటలకు సంబంధించిన ప్రస్తావన. భారతీయ జానపద ప్రదర్శన కళల్లో అతి ప్రాచీనమైన దృశ్య రూపకానికి చెందినది తోలు బొమ్మలాట. క్రీ.పూ 3 వ శతాబ్దం నాటికే తెలుగు దేశంలో తోలు బొమ్మలాట ప్రచారంలో ఉన్నట్లు తెలుస్తోంది.చరిత్రకారుల ప్రకారం తోలు బొమ్మలు క్రీ.పూ 2500 సం.నకు పూర్వం, పురాతన నాగరికత అయిన హరప్పా, మొహంజోదారో కొన్ని వేల కిలోమీటర్ల వరకూ వ్యాపించినట్లు చెపుతారు. క్రీ.పూ 3 వ శతాబ్దానికి చెందిన అశోకుని శిలా శాసనాల్లో జంబూ ద్వీపానికి బొమ్మలాట ప్రదర్శన రంగంగా ఆపాదించారు. పతంజలి మహాభాష్యంలో తన కాలపు వినోద సాధనాలను వివరిస్తూ మూడు ప్రధానమైన వాహికలను వివరిస్తూ వాటిలో బొమ్మలాట ఒక ప్రధనమైన వాహిక అని వివరించారు. తేరి గాథ అను బౌద్ధ గ్రంథంలో బొమ్మలాటకు సంబంధించిన ప్రస్తావన ఉంది. వాత్సాయనుని కామసూత్రాల్లో బొమ్మలలోని రకాలు, బొమ్మలాటల్లోని తేడాలు చర్చింప బడినాయి. కన్యలను ఆకర్షించడానికి బొమ్మలాటల ప్రదర్శన అవసరమని వాత్సాయనుని వివరణ. నాటకానికి, తరువాత పరోక్షంగా తోలుబొమ్మలాట సినిమాకు మూలమైంది. కదలికలోని ఆనందం కనుక్కున్న మనిషి ఆలోచనలో నుండి పుట్టిందే బొమ్మలాట. స్థిరత్వం నుండి చలనం వైపుకు పయనించడంలో భాగంగా ప్రాచీన మానవుడు బొమ్మలాటను సృష్టించు కున్నాడు. కథ చెప్పడం మొదలైన తరువాత ఆ కథలోని పాత్రలు తెరమీద కనిపిస్తే, నటిస్తే చూడాలన్న జనపదుడి తపనలో నుండి బొమ్మలాట పుట్టింది. బొమ్మలతో ఆడుకోవడం అతి ప్రాచీన కళ. కొయ్యబొమ్మ లాటలు, కట్టెబొమ్మ లాటలు, తొడుగు బొమ్మలాటలు, తళ్ళబొమ్మ లాటలు, బుట్టబొమ్మ లాటలు, తోలుబొమ్మ లాటలు అని బొమ్మలాటలు అనేకము ఉన్నాయి. రంగస్థలంపై పొడవాటి గుంజలపై తెల్లటి వస్త్రాన్ని లేదా పంచెను ముందు భాగంలో గట్టిగా లాగి కడతారు. తెర భూమి నుండి నిలువుగా ఉండకుండా కొంచెం ఏటవాలుగా కడతారు. ఈ విధంగా కట్టడం వల్ల బొమ్మలను ఆడించే టప్పుడు బొమ్మలకు కాళ్ళు అడ్డు తగలకుండా ఉంటుంది. తోలు బొమ్మల ప్రతిబింబాలు సరిగ్గా తెరపై పడడానికి తెరలోపలి నుండి పూర్వం కాగడాలు ఉపయోగించేవారు. విద్యుత్ సౌకర్యం అభివృద్ధి చెందిన తర్వాత ఎక్కువ కాంతిని ఇచ్చే విద్యుత్ బల్బులను వాడుతున్నారు.ప్రదర్శన సంబంధమైన కదలికలకు అనుగుణంగా ప్రధాన గాయకుడు పాడుతూ వుంటే, మిగిలిన వారు వంతలుగా పాడుతారు. వంతల్లో స్త్రీలు ప్రధానంగా ఉంటారు. రాగం తీయడం, ముక్తాయింపు, సంభాషణ ధోరణిలో స్త్రీగొంతు ముఖ్యపాత్ర వహిస్తుంది. స్త్రీ పాత్రలకు స్త్రీలే పాడతారు.తోలు బొమ్మలాటలో సామాజిక స్థితిగతులకు దర్పణంగా నిలిపి, పాత్రల ద్వారా సమాజంలో ఉండే దురాచారాలను, మూఢ నమ్మకాలను ఎండగడతారు. ఇందులో సామెతలు, లోకోక్తులు, పొడుపు కథలు, నీతికథలు మొదలైనవి చోటు చేసుకుంటాయి. అదేవిధంగా అభినయాలకు స్వభావానుగుణంగా తేల్చడానికి వాద్యానికి సంబంధించి హార్మోనియం, తాళాలు, తొక్కుడుబిళ్ల, మద్దెల, డప్పు, గజ్జెలు వంటివి ప్రధాన భూమికను నిర్వహిస్తాయి. తోలు బొమ్మల ప్రదర్శనలో రామాయణం, భారతం లకు సంబంధించిన కథా వస్తువులు ఉంటాయి. లంకా దహనం, సతీసులోచన, యయాతి, అంగద రాయబారం, మైరావణ వధ, విరాటపర్వం, పద్మవ్యూహం, ఉత్తర గోగ్రహణం వంటి కథలతో తోలు బొమ్మలను ప్రదర్శిస్తారు. తోలు బొమ్మలు ఆంధ్ర రాష్ట్రంలో ప్రాచీన ఓడరేవులైన కళింగపట్నం, భీమునిపట్నం, కోరంగి, మచిలీపట్నం, వాడరేవు, కొత్తపట్నాల నుంచి విదేశాలకు భారతీయులతో పాటు వెళ్ళాయి. పర్షియా, టర్కీ ల మీదుగా గ్రీసు దేశంలో ప్రవేశించిన తోలుబొమ్మలు, గ్రీసులో నూతన రూపం సంతరించుకుని ఉత్తరాఫ్రికా లోని ముస్లిం దేశాలకు, 17వ శతాబ్దంలో ఇటలీకి, అక్కడినుండి ఫ్రాన్స్ లోని వెర్సయిల్స్, పారిస్, పేలేరాయల్ నగరాలకు వ్యాపించాయి. తోలు బొమ్మలు కాలానుగుణంగా ఆయాదేశాల్లో భిన్నరూపాలు ధరించినప్పటికీ, భారతదేశం వీటికి మాతృక అని చెపుతారు. తోలుబొమ్మల ఆటలు క్రమేపీ కనుమరుగు కాక తప్పని స్థితి నెలకొంది. తోలు బొమ్మల కళారూపం అంతరించి పోవడానికి గల కారణం నాటకాల ప్రభావం ఉధృతంగా ఉండడం, పద్యనాటకాల ప్రాధాన్యత పెరగడం, నాటకాలలో శాస్త్రీయతకు, సాంకేతిక పరిజ్ఞానానికి ఉన్నతస్థానం లభించడం, సినిమాలు ప్రజలను సమ్మోహితులను చేయడం, తెరపై ప్రేక్షకులకు కావలసినవి అందించడం, అదేవిధంగా ఇంట్లోనే జనరంజకం అన్న నేపథ్యంలో విస్తృతంగా ఛానల్స్ వచ్చి ప్రపంచ తీరు తెన్నులను మార్చడం వంటి ఎన్నో కారణాలు తోలుబొమ్మలు లాంటి కళారూపాల మనుగడకు సవాలుగా నిలిచాయి. ఇలాంటి విషమ పరిస్థితుల్లో, మన ప్రాచీన కళా రూపాల ఆనవాళ్ళు అని చెప్పడానికి వాటిని బ్రతికించు కోవలసిన అవసరం ఎంతైనా అవసరం.

# ఇండియాలో జమ్ము-కశ్మీర్ విలీనం




అక్టోబర్ 26, 1947న నాటి జమ్ము-కశ్మీర్ రాచరిక రాజ్య పాలకుడైన మహారాజ హరి సింగ్ భారత ప్రభుత్వంతో "ఇనుస్ట్రుమెంట్ ఆఫ్ ఆక్సెషన్ (విలీన సాధన/ప్రవేశ పత్రం)"పై సంతకం చేయడంతో జమ్ము-కశ్మీర్ ప్రాంతం చట్టబద్దంగా భారతదేశంలో అంతర్భాగంగా విలీనం కావడం జరిగింది. 2020 నుంచి ప్రతి ఏట 26 అక్టోబర్‌న ప్రభుత్వం అధికారిక సెలవు దినం ప్రకటించింది. 77వ జె అండ్ కె విలీన దినోత్సవాన్నిల పర్వదినంగా భావిస్తూ ర్యాలీలు, బాణాసంచా పేల్చడం, జాతీయ గీతాలాపన చేయడం లాంటి వేడుకలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. కాశ్మీరీ వేర్పాటువాదులు, పాకిస్థానీ సానుభూతి పరులు ఈ రోజన విలీన దినానికి బదులుగా "బ్లాక్ డే" పాటించడం కూడా అక్కడక్కడ కొనసాగుతోంది. భారత్‌కు స్వాతంత్ర్యం ఇస్తూనే వలస పాలకులు అఖండ భారత్‌ను మతపరమైన ప్రాతిపదికగా రెండు దేశాలుగా విభజించడం, ముస్లిమ్‌లు పాకిస్థాన్ వైపు, హిందువులు భారత్ వైపు వలసలు వెళ్లడం, అల్లర్లు/హత్యలు/దోపిడీలు లాంటి హృదయవిదారక ఘటనలు మిగిలేచిన విభజన గాయాలు నేటికీ ఇంకా మాసిపోలేదు. నాటి పరిస్థితుల్లో భారతదేశవ్యాప్తంగా 570కి పైగా ప్రిన్స్‌లీ స్టేట్స్ లేదా రాచరిక రాజ్యాలు ఉండగా వాటిని భారత్ లేదా పాకిస్థాన్‌లో విలీనం కావాలని సూచించారు. 15 ఆగష్టు 1947న 560కి పైగా రాచరిక పాలన ప్రాంతాలు భారత్‌లో విలీనం కావడానికి అంగీకరించగా జమ్ము-కశ్మీర్, హైదరాబాదు, జూనఘడ్ ప్రాంత రాజ్యాలు మాత్రం విలీనాన్ని వ్యతిరేకించాయి. నాటి జమ్ము-కశ్మీర్ రాజు మహరాజ హరి సింగ్ భారత్‌లో విలీనానికి ఇష్టపడక, పాకిస్థాన్‌తో సాధారణ సంబంధాలను కొనసాగిస్తూ స్వతంత్ర రాచరిక రాజ్యంగా ఉంటామని తెలిపారు. అక్టోబర్ 1947లో పాకిస్థానీ గిరిజన పాస్తూన్ వర్గ దళంతో పాటు పాక్ సైన్యం కూడా కాశ్మీర్‌ను ఆక్రమించుకోవాలనే నెపంతో పాకిస్థాన్ ఏకపక్షంగా దూకుడు పెంచి "ఆపరేషన్ గుల్మార్గ్" దండయాత్ర ప్రయత్నాలు ప్రారంభించి మహారాజను లొంగదీసుకోవాలని శ్రీనగర్ వైపు దళంగా కదిలారు. ఈ దుర్మార్గపు దండయాత్రలో ఉత్తర కశ్మీర్ బారముల్లా ప్రాంతంలో 11,000లకు పైగా సాధారణ ప్రజలు హత్యలు చేయబడ్డారు. శాంతి భద్రతలు చేయి దాటడంతో మహారాజ హరి సింగ్ భయంతో తమను కావాడాలని భారత్‌ను కోరడం, భారత్‌లో విలీనం అయితేనే కాపాడుతామని భారత ప్రభుత్వం తెలుపడం, 26 అక్టోబర్ 1947న "ఇనుస్ట్రుమెంట్ ఆఫ్ ఏక్సెషన్ లేదా విలీన/ప్రవేశ సాధన పత్రం" పత్రంపై సంతకం చేయడంతో పాకిస్థానీ దండయాత్ర దళాన్ని భారత సైన్యం నిలువరించి జమ్ము-కశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేసుకుంది. ఇనుస్ట్రుమెంట్ ఆఫ్ ఏక్సెషన్ తమకు సమ్మతం కాదని, కశ్మీర్ మా భూభాగమని నాటి నుంచి నేటి వరకు పాకిస్థాన్ పోరాటాలు, యుద్ధాలు, ఉగ్రవాద దాడులు, అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావనలు చేస్తూనే ఉన్నది. ఈ విషయం 1948లో ఐరాస వేదికకు చేరగా, 01 జనవరి 1949న కాల్పుల విరమణతో పాటు వాస్తవాదీన రేఖ (ఎల్ ఓ సి) విషయంలో అంగీకారం కుదరడం, గిల్జిట్/బలూచిస్థాన్ ప్రాంతాలు పాకిస్థాన్ వైపు, ఇతర ప్రాంతాలు భారత్ వైపు విభజించబడ్డాయి. నాటి నుంచి నేటి వరకు 1965, 1989, 19999 (కార్గిల్ వార్) లాంటి పలు సందర్భాల్లో పాకిస్థాన్ దూకుడుగా భారత్‌పై ఒత్తిడి లేదా పోరాటాలు చేయడం, ఉగ్రమూకల్ని ఉసిగొల్పడం, వేర్పాటు వాదులకు వంత పలకడం, భారతాన్ని అస్థిరపరిచే విఫల కుతంత్రాలు చేయడం, ఓటమి చవిచూడడం కొనసాగుతూనే ఉన్నది. ఆగష్టు 05 ఆగష్టు 2019న జమ్ము-కశ్మీర్ రాష్ట్రానికే సంబంధించిన ప్రత్యేకమైన 370, 35ఏ ఆర్టికిల్స్ రద్దు కావడంతో పాటు జె అండ్ కె కేంద్రపాలిత ప్రాంతంగా లేదా యూనియన్ టెరిటరీగా రూపాంతరం చెందడం మనకు తెలుసు. ఇప్పటికైనా బలమైన భారతదేశం ప్రదర్శించే ఓపికను బలహీనతగా భావించకుండా, పాకిస్థాన్ ప్రభుత్వం, వేర్పాటువాదులు, ఉగ్రమూకలు తోకలు ముడువాలని, లేదంటే మరో చావు దెబ్బ తినడానికి సిద్ధంగా ఉండాలని పౌర సమాజం సూచిస్తున్నది. భరతమాత నుదిటి బొట్టు వలె అందమైన జె అండ్ కె ప్రాంతం శాంతియుత వాతావరణంలో ముందుకు సాగాలని కోరుకుందాం, జమ్ము-కశ్మీర్‌కు విలీన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేద్దాం.

# విద్యా కమిషన్ సిఫార్సులను ఏమయ్యాయి?

ప్రాథమిక పాఠశాలలను అనుసంధానం చేస్తూ, పూర్వ ప్రాథమిక విద్యను సార్వత్రికం చేయడం, నాణ్యమైన విద్య ద్వారా పాఠశాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధి , ఉపాధి నైపుణ్యాలు, అప్రెంటిషిప్‌లతో కూడిన ప్రమాణాలతో ఉన్నత విద్య, ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు ప్రాథమిక నైపుణ్యాలతో బాధ్యత గల ప్రపంచ పౌరులుగా తయారు చేయడం, విద్యకు సంబంధించిన ఇతర అంశాలను పరిశీలించి, ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సూచించే అంశాలతో పాటు, బోధనా పద్ధతులలో, అభ్యసనా సామర్థ్యాల మూల్యాంకనలో వస్తున్న మార్పులను, పర్యవేక్షణలో సాంకేతిక అంశాల వాడకంపై ప్రభుత్వానికి సిఫార్సులు, సూచనలు చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసింది. దీనికి విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళిని చైర్మన్‌గా నియమించింది. కమిషన్‌లో ఉండాల్సిన ముగ్గురు సభ్యుల నియామకం పూర్తికాకుండానే చైర్మన్ ప్రభుత్వం నిర్దేశించిన అంశాల పరిశీలనకు క్షేత్ర పర్యటనలు చేస్తూ కార్యరంగంలోకి దూకడాన్ని స్వాగతిస్తున్నాం. ఉస్మానియా విశ్వవిద్యాలయాల్లో నెలకొన్న సమస్యలు తీసుకోవాల్సిన చర్యలపై ఇటీవల విద్యా కమిషన్ చైర్మన్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలో మౌలిక వసతులు, ఆర్థిక వనరులు, పరిశోధన, నిధుల కొరత, మెస్ బకాయిలు, ఫీజు రీయింబర్స్మెంట్, బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీల భర్తీ, నియామకాలపై విస్తృతంగా చర్చించారు. ప్రైవేటు రంగంలో వైద్య విద్య అందించే కళాశాలలు 28 ఉండగా వాటిలో 50% వరకు అధ్యాపకులు లేరు. 66.31% ట్యూటర్ల కొరత ఉంది. ఇక లెక్చర్ హాళ్లు, పరీక్షా కేంద్రాలు సరిపోను లేవనేది, గ్రంథాలయాల్లో పుస్తకాల కొరత క్షేత్రస్థాయిలో వాస్తవాలు. ఇవన్నీ నేషనల్ మెడికల్ కమిషన్ తనిఖీల్లో బయటపడ్డాయి. అట్లే ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కూడా అధ్యాపకుల కొరత ఉంది. అన్ని విశ్వవిద్యాలయాల పరిస్థితి తీసుకోవాల్సిన చర్యలు ఇంచుమించు ఇవే ఉన్నాయి. పాఠశాల విద్యకు సంబంధించిన సమస్యల్లో ఖాళీ పోస్టుల భర్తీ, మౌలిక వసతుల కల్పనే ప్రధానం కానున్నది. పాఠశాల విద్యను 5o3o3o4 పద్ధతిలో వ్యవస్థీకరించి, పాఠ్యప్రణాళికలను, పాఠశాల విద్యా వ్యవస్థను ధ్వంసం చేసే నూతన జాతీయ విద్యా విధానం మీద రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన సూచనలు చేయాలి. ఏ విద్యా సంస్థ అయినా సరే పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయం, ఇంజనీరింగ్, వైద్య కళాశాలలు గాని వాటిలో మౌలిక వసతుల కల్పన, బోధనా సిబ్బంది నియామకాలు ఏటా జరగకుండా విద్యాసంస్థలను నాణ్యమైన విద్యను అందించే విజ్ఞాన కేంద్రాలుగా రూపొందవు. ప్రైవేటు విద్యాసంస్థలు కూడా నిర్దేశించిన నిబంధనల ప్రకారం బోధన జరిగేలా, సౌకర్యాల కల్పన జరిగేలా ప్రభుత్వ నియంత్రణ ఉండాల్సిన అవసరం ఉంది. అందుకని ఆచరణాత్మక సూచనలను విద్యా కమిషన్ చేయాలి. దేశీయంగా విద్యకు జీడీపీలో ఆరు శాతం నిధులను కేటాయించాలని కొఠారి కమిషన్, జాతీయ విద్యా విధానం సిఫార్సు చేశాయి. కానీ వ్యయం 3.5% లోపే ఉంటుంది. అందులోనూ భవనాల నిర్మాణం వంటి వాటికి అధికంగా ఖర్చు చేస్తూ, విద్యా పరిశోధన ఉపాధ్యాయ శిక్షణ తదితర కీలక అంశాలను విస్మరిస్తున్నారు. కొఠారి కమిషన్ సిఫార్సుల మేరకు బడ్జెట్లో 30% నిధులను విద్యాశాఖకు కేటాయించాలి. కానీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్లో 7.31% నిధులు మాత్రమే కేటాయిస్తే, విద్యా సంస్థల అవసరాలు తీర్చలేని పరిస్థితి ఉంది. విద్యా కమిషన్ నిధులు పెంచడానికి ఆచరణాత్మక సిఫార్సులు చేసినప్పటికీ, ప్రభుత్వం ప్రాధాన్యతతో నిధులు కేటాయిస్తేనే విద్యా కమిషన్ సూచనలకు సార్థకత కలుగుతుంది. విద్యా కమిషన్ నియామకం ఆరంభ శూరత్వం కాకూడదు. రాష్ట్ర జనాభాలో 60 శాతం 35 ఏళ్ల లోపు వయసు వారే! ఆ యువశక్తిని సద్వినియోగం చేసుకునేలా, అన్ని రంగాల్లో తెలంగాణ సమాజం ముందంజ వేసేలా చర్యలు తీసుకోవాలి. ఆరోగ్య పరిరక్షణ, సెమీకండక్టర్ల తయారీ, హరిత ఇంధనాలు, వ్యర్థాల నిర్వహణ, వ్యవసాయంలో డ్రోన్ సాంకేతికల వినియోగం తదితర రంగాల్లో నిపుణుల కొరత ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. కృత్రిమ మేధ, రోబోటిక్స్, వర్చువల్ రియాలిటీ, డేటా సైన్స్‌తో పాటు ఆరోగ్య బీమా, చిల్లర విపణి, నిర్మాణ రంగాల్లోనూ భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు భారీగా ఉంటాయని అధ్యయనాలు చెబుతున్నాయి. వీటిని అందిపుచ్చుకునేలా మన యువతను తీర్చిదిద్దుకోవడానికి తగిన విధంగా కమిషన్ సిఫార్సులు చేయాలి. ప్రపంచీకరణ యుగంలో ఒక స్పష్టమైన దార్శనికత, అందుకు అవసరమైన కార్యాచరణ లేకుండా విద్యావ్యవస్థను తీర్చిదిద్దడం సాధ్యం కాదు. కాబట్టి విశ్వవిద్యాలయాలను మన సామాజిక అవసరాలకు అనుగుణంగా కోర్సులను రూపొందించేలా, విద్యార్థులకు నైపుణ్యాలు అలవర్చేలా , పాఠ్య ప్రణాళికలను తయారు చేయడంతో పాటు అందుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించా లి. ఆర్థిక వనరులతో సంబంధం ఉన్న అంశాలపై చైర్మన్ ప్రభుత్వానికి సూచనలు చేయగలరే కానీ విధాన నిర్ణయం తీసుకోవాల్సింది అంతిమంగా ప్రభుత్వమే! ప్రధానంగా విద్యాశాఖ నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవాలి. విద్యా కమిషన్ చేయబోయే సిఫార్సులకు చట్టబద్ధత వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే మన విద్యారంగాన్ని మేలిమి విద్య అందించే విజ్ఞాన కేంద్రాలుగా

# డ్రోన్ పనితీరు భళా..

వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ప్రపంచంలో డ్రోన్ ఇంజినీరింగ్ మరింత అధునాతనంగా, విస్తృతంగా మారడంతో, ఈ మానవరహిత ఎగిరే యంత్రాలు 21వ శతాబ్దపు సాంకేతిక వినియోగంలో అంతర్భాగంగా మారాయి.డ్రోన్ చిన్న, పైలట్ లేని విమానం లాంటిది. దీనిని అధికారికంగా మానవరహిత వైమానిక వాహనం అని పిలుస్తారు. సరళంగా చెప్పాలంటే, ఇది ఎగిరే రోబోట్, దీనిని దూరం నుండి నియంత్రించవచ్చు. వీటిని నావిగేట్ చేయడానికి ప్రత్యేక సెన్సార్లను కలిగి ఉంటాయి. ప్రారంభంలో, సైన్యం ప్రధానంగా లక్ష్య సాధన, సమాచారాన్ని సేకరించడం వంటి వాటి కోసం డ్రోన్‌లను ఉపయోగించింది. వివిధ రకాల డ్రోన్‌లు ఉన్నాయి, ప్రతి ఒక్కటి నిర్దిష్ట ప్రయోజనాల కోసం రూపొందించబడ్డాయి. ఏరియల్ ఫోటోగ్రఫీ, ఎక్స్‌ప్రెస్ షిప్పింగ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, జియోగ్రాఫికల్ మ్యాపింగ్, బిల్డింగ్ ఇన్‌స్పెక్షన్‌లు, క్రాప్ మానిటరింగ్, కార్గో ట్రాన్స్‌పోర్ట్, లా ఎన్‌ఫోర్స్ మెంట్, వాతావరణ అంచనా వంటి రంగాలు డ్రోన్‌ల వినియోగం విరివిగా వుంది. నిర్మాణ రంగంలో కమర్షియల్ డ్రోన్స్ మెత్తం మార్కెట్‌లో 40% వాటాని ఆక్రమించుకున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ఓర్వకల్లులో డ్రోన్ హబ్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించడం వెనుక అనేక కారణాలు ఉన్నాయి. ప్రత్యేక హబ్ ఏర్పాటుతో తయారీ పరిశ్రమలు, డ్రోన్ టెస్టింగ్ సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. అమరావతి డ్రోన్ సదస్సులో స్ట్రాటజిక్ ఫ్రేమ్ వర్క్ ఫర్ బిల్డింగ్ ఏపీ డ్రోన్ ఎకో సిస్టంపై కీలక పత్రంలో ఈ విషయాలను తేటతెల్లం చేస్తోంది. శిక్షణ, సర్టిఫికేషన్, అసెంబ్లింగ్ యూనిట్లు, రిపేర్లు, నిర్వహణ సేవలు, ఎకోసిస్టం అభివృద్ధి చెందుతుంది. ఈ సదుపాయాలతో అంకుర పరిశ్రమలు పెరుగుతాయి ఆంధ్రప్రదేశ్‌లో డ్రోన్ సంబంధిత వ్యాపారాలకు అవసరమైన అన్ని అనుమతులను సింగిల్ విండో విధానంలో ప్రభుత్వం అందిచటానికి విధి విధానాలను రూపొందిస్తోంది. దగ్గరలో ఉన్న కర్నూలు విమానాశ్రయంలోని రన్‌వేను డ్రోన్ల పరిశీలనకు వినియోగించుకోవచ్చు. డ్రోన్ తయారీ పరిశ్రమలకు అవసరమైన అనుబంధ కంపెనీల ఏర్పాటుకు పది వేల ఎకరాల వరకు అందుబాటులో ఉంటుంది. హైదరాబాద్- బెంగళూరు నగరాలకు దగ్గరగానూ ఉంటుంది. ఇక్కడ ఏర్పాటు చేసే సంస్థలకు అనుమతులన్నీ ప్రభుత్వమే సమకూర్చుతుంది. ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించడం వల్ల డీజీసీఏ అనుమతులు అక్కర్లేదు. ఏపీలో ఇతర ప్రాంతాల్లోనూ డ్రోన్ పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులివ్వనున్నారు. అయితే అవసరమైన డీజీసీఏ, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అనుమతులు, ఇతర లైసెన్సులు వారే సమకూర్చుకోవాల్సి ఉంటుంది. డ్రోన్ల రంగంలో మన దేశ వాటా కేవలం 3 శాతం దీన్ని కనీసం 20 శాతానికి పెంచాలని కేంద్రం భావిస్తోంది. ఇందులో రానున్న విస్తృత అవకాశాలను అందిపుచ్చుకునేందుకు వీలుగా ఏపీ ప్రభుత్వ విధానాలు రూపొందిస్తోంది. డ్రోన్ల వినియోగానికి విస్తృత అవకాశాలున్న మ్యాపింగ్, సర్వే, వ్యవసాయం, ఫొటోగ్రఫీ, తనిఖీలు, నిఘా రంగాలను కీలకంగా భావిస్తోంది 'విభిన్న రంగాలు, ప్రభుత్వ శాఖల్లో డ్రోన్ల వినియోగం, ప్రోత్సాహకాలు, కృత్రిమ మేధతో అనుసంధానం, తయారీ రంగాన్ని ప్రోత్సహించే వాణిజ్య విధానం వంటివి అందుబాటులోకి తేవడం. తద్వారా డ్రోన్ అనుకూల వాతావరణాన్ని రాష్ట్రంలో కల్పించాలని యోచి స్తోంది. ఏపీలో డ్రోన్ల రంగం ద్వారా ఐదేళ్లలో ఆరువేల కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ రంగం లో వెయ్యి కోట్ల పెట్టుబడులు, 12,500 మందికి ఉపాధి కల్పించేలా ముసాయిదా డ్రోన్ పాలసీని ప్రకటించింది. వివిధ రంగాలలో డ్రోన్ వినియోగం వల్ల ఆనేక అంకుర సంస్థలు వీటిని తయారు చేయడానికి ముందుకు వస్తున్నాయి వాటికి కావల్సిన సాంకేతిక పరిజ్ఞానం రూపకల్పన విడిభాగాల తయారీ నిర్వహణ వంటి కార్యకలాపాల ద్వారా అంకుర సంస్థలు ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నాయి. దీని ద్వారా ఉపాధి కల్పన కలుగుతోంది. వివిధ పరిశ్రమలలో డ్రోన్‌ల వినియోగం వల్ల సామర్థ్యాలు మెరుగుపడటమే కాకుండా పెట్టుబడి పెరుగుదల నూతన ఆవిష్కరణకు దోహదపడుతున్నాయి. వ్యవసాయ రంగంలో, డ్రోన్ల ఉపయోగం ఖచ్చితమైన వ్యవసాయానికి అమూల్యమైన సాధనాలుగా మారాయి. పంట పర్యవేక్షణ, నేల విశ్లేషణ కోసం వీటిని విస్తృతంగా ఉపయోగిస్తారు. వ్యవసాయంలో డ్రోన్‌ల వినియోగం వ్యవసాయ నిర్వహణ మెరుగుపడింది. రైతులు నిర్ణయాలు తీసుకోవడానికి, నీటిపారుదల పద్ధతులను మెరుగు పరుచుకోవడానికి, సామూహిక సత్యరక్షణ చర్యలకు రైతులు తాజా డ్రోన్ సాంకేతికతను ఉపయోగించుకుంటున్నారు, మరింత స్థిరమైన, సమర్థవంతమైన వ్యవసాయ పద్ధతులకు డ్రోన్‌లు దోహదపడుతున్నాయి.

# విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉన్నత శిఖరాలకు ఎదగాలి





## జిల్లా ఎస్పీరావుల గిరిధర్

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**విద్యార్థులు తమ లక్ష్య సాధనకు విద్యార్థి దశ నుండే గొప్ప వ్యక్తులకు సంబంధించిన మంచి బుక్స్ చదవడం అలవర్చుకోవాలని, అలాగే మంచి స్నేహితులను కూడ ఎంపిక చేసుకోవడం అవసరం అని జిల్లా రావుల గిరిధర్ విద్యార్థులకు సూచించారు. గురువారం వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ విన్నపం మేరకు పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో జిల్లా ఎస్పీ ఇంటరాక్ట్ సెక్షన్ నిర్వహించి విద్యార్థులకు ఉన్న సందేహాలను తీర్చడం తో పాటు లక్ష్యాన్ని ఎలా చేరాలో పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు జీవితం లో ఉన్నత విజయాలను అందుకోవడానికి గొప్ప గొప్ప విజయాలు సాదించిన వారి చరిత్రలను , వారికి సంబంధించిన బుక్స్ ను చదవడం అలవర్చుకోవాలని మరియు విద్యార్థిగా ఎదిగే క్రమం లో తోటి స్నేహితులను మంచి వారిని ఎంపిక చేసుకోవాలని అన్నారు. సబ్జెక్టు లలో వచ్చే తక్కువ మార్కులను చూసి నిరాశ చెందవద్దు అని, నిరాశ చెందడం వల్ల సమయం వృధా అవడం తో పాటు మానసికంగా బాధను కలగజేస్తుంది అని అన్నారు. ఎలాంటి ఒడిదుడుకులు ఎదురైనా ఎల్లప్పుడూ సంతోషంగా ఉండటం నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. పై తరగతుల విద్యార్థులు ఇప్పటి నుండే లక్ష్యాన్ని ఎన్నుకొని ఆ దిశగా కష్టపడాలని అన్నారు.ప్రతి విద్యార్థి ఒక డ్రీమ్ ను ఎంపిక చేసుకొని అందుకు ఏమీ చేయాలో, ఎలా చేస్తే చేరుకోగలమో ఆలోచించాలని అన్నారు. అందుకు క్రమ శిక్షణ కూడ అవసరం అని క్రమ శిక్షణ అనేది జీవితం లో రొటీన్ బాగం కావాలని అన్నారు. ఎన్నో ఫేలుర్ తరువాత సక్సెస్ వస్తుందని కావున లక్ష్యాన్ని చేరే క్రమం లో ఎన్నీ ఓటములు చెందిన ప్రయత్నం చేయడం అపవద్దని అన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యల పై ఫైట్ చేస్తూ ముందుకెళ్లాలని,విద్యార్థులు రోజు ఫిజికల్ యాక్టివిటీస్ చేయలని తద్వారా ఫిజికల్ గా స్ట్రాంగ్ అవుతారని అందుకు రోజు గేమ్స్ అడటం, రన్నింగ్ చేయడం అలవర్చుకోవాలని సూచించారు.మీ తల్లదండ్రులు మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయొద్దని, మీరూ ఏమి కావాలని అనుకుంటున్నారో వారికి తెలియజేసి నచ్చజెప్పాలి అని అన్నారు. మరియు హెల్మెట్ పెట్టుకోక పోవడం వంటి చిన్న చిన్న తప్పిదాల వాళ్ల ప్రతి సంవత్సరం ఎంతోమంది మరణిస్తున్నారు అనీ రోడ్ సేఫ్టీ నియమాలు పాటించడం ఎంత అవసరమో విద్యార్థులకు తెలియజేశారు.ఆనంతరం విద్యార్థులు చదువులో, జీవిత లక్ష్యాలను చేరే క్రమంలో ఉన్న సందేహాలను ఎస్పీ గారిని అడిగి నివృత్తి చేసుకున్నారు. అలాగే ఎస్పీ మేడమ్ గారు విద్యార్థి దశ లో ఎదురయ్యే సమస్యలను ఎలా అధికమించారో విద్యార్థులకు తెలియజేశారు. పోలీస్ శాఖ వనపర్తి ప్రజలకు ఏలాంటి సేవలు చేయలని అనుకుంటున్నారు అన్న విద్యార్థి ప్రశ్నకు ప్రజలు తాము సురక్షితంగా ఉన్నాము అనుకునే విధంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ఎస్పీ తెలిపారు.

ఈ కార్యక్రమం లో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ జగన్ నాయక్, మెకానికల్ హెచ్ ఓ డి,శ్యామ్ రావు, కళాశాల అధ్యాపకులు మరియు 500 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్య కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి కఠిన శిక్షలు

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజని




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** పౌరులు సమాజంలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని వనపర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. రజని అన్నారు. గురువారం వనపర్తి లోని ఓ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైనర్ పిల్లలు వాహనాలను నడపరాదని సూచిం చారు. మైనర్లకు బాల్యవివాహాలు చేయరాదని వివరించారు. పిల్లల చేత పనులు చేయించరాదని వివరించారు. చట్టాన్ని అతిక్రమిస్తే సమాజంలో పలు అనర్థాలు చోటు చేసుకుంటాయని మెరుగైన సమాజ నిర్మాణంలో విద్యార్థులు యువత పాత్ర ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన పెంచుకొని సన్మార్గంలో పయనించాలని వివరించారు. లోక్ అదాలత్ లో ఉచిత న్యాయ సేవలు ఉన్నాయని అర్హులు అయిన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు సఖి లీగల్ కౌన్సిల్ డేగల కృష్ణయ్య మాట్లాడుతూ మహిళా చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్గొనబోమని ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా 14 సంవత్సరాల లోపు పిల్లలు పని చేయరాదని, పిల్ల లను పనిలోకి పెట్టుకున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. ఈ సదస్సులో సఖి కేంద్రం ని కార్యనిర్వాహకురాలు ఎం కవిత న్యాయవాదులు నరేందర్ బాబు భరణి, కళాశాల ప్రధానాచార్యులు విజయ్ కుమార్, కళాశాల నిర్వహకురాలు స్వప్న, అధ్యాపకులు భాను, అశోక్ సాగర్, శివరాజ్, శేఖర్ గౌడ్, రమేష్ నాయక్, రాములు, శివ, కృష్ణయ్య మరియు లోకదాలత్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు




## పాల్గొన్న మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ లు శ్రీవాణి, సలోమి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** బాల్య వివాహ నిరోధక చట్టం-2006 ప్రకారం బాల్య వివాహం చేసుకున్న, నిర్వహించిన,సహకరించిన ప్రతి ఒక్కరు శిక్షార్హులని మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ లు శ్రీవాణి, సలోమి అన్నారు. గురువారం వనపర్తి లోని ఓ ప్రైవేటు కళాశాలలో డి ఆర్ డి ఓ ఉమాదేవి ఆధ్వర్యంలో బాల్య వివాహల నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలోషీ టీం ఎస్సై అంజాద్,డిసిపియు రాంబాబు, నరేందర్, సాయిలీల, భరోసా కేంద్రం సభ్యులు శిరీష,నాగలక్ష్మి కళా జాతర బృందం శివలింగం, నాగమ్మ, రాధా, నరసింహులు, రాజు,కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.


# క్రీడా జీవితంలో విద్యార్థులు సత్తా చాటాలి




## రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** జాతీయ స్కూల్ గేమ్స్ సమాఖ్య రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో 68వ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ను గురువారం కడ్తాల్ మండల కేంద్రంలో మండల విద్యాధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు స్థానిక సీఐ శివప్రసాద్, వ్యాయమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ 68వ ఎస్ జిఎఫ్ఐ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నీకి కడ్తాల మండల కేంద్రం ఆతిథ్యం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన, ఈ టోర్నీలో పాల్గొనబోయే రంగారెడ్డి జిల్లా 27 మండలాలకు చెందిన వివిధ పాఠశాలల అండర్ 14 మరియు 17 విద్యార్థిని,విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని తద్వారా భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు మెరుగుగా ఉంటాయని సూచించారు. విద్యార్థుల క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించడానికి ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుండి విద్య మరియు క్రీడలలో నైపుణ్యాన్ని ప్రదర్శించే విద్యార్థులకు తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు జంగయ్య, బటర్ఫ్లై పాఠశాల ప్రిన్సిపల్ సంజీవ్,పీఈటీలు భీముడు, చంద్రమోహన్ ఉపాధ్యాయులు మల్లయ్య, వివిధ మండలాల పిఈటిలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కమ్యూనిటీ హాల్‌కు స్థలాన్ని కేటాయించాలని వినతి



**అగ్నిధార న్యూస్ మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటి పరిధిలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్‌జీ గురువారం కోరారు.ఈ మేరకు స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా, మున్సిపల్ కమీషనర్ మనోహర్‌కు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ప్రస్తుతం మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు గతంలోనే రూ. 5లక్షల నిధులు మంజూరు చేశారన్నారు.మంథనిలో 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం గోదావరినదికి వెళ్లే సబ్ స్టేషన్ వద్ద ఉన్న భూమిలో కొంత భూమిని కమ్యూనిటీ హాల్‌కు కేటాయించేలా కృషి చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# .ప్రపంచ శాంతి పై ఉపన్యాస పోటీలు




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐక్యరాజ్యసమితి ఆవిర్భావ దినోత్సవం అక్టోబర్ 24 పురస్కరించుకొని విద్యార్థులకు ప్రపంచ శాంతి పై ఉపన్యాస పోటీలు నిర్వహించడమైనది, ప్రపంచ శాంతి పై యుద్ధాల ప్రభావం అనే అంశంపై కోమ్ము చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కొమ్ము వెంకటేష్ వైస్ ప్రెసిడెంట్ ప్రతాపరెడ్డి కార్యదర్శులు బీముడు రాజులు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో విజేతలుగా నిల్చిన విద్యార్థులు అక్షయ్ కుమార్,భవాని లకు బహుమతులు ఇచ్చి సన్మానం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# చోరీ అయిన మొబైల్ ఫోన్లను గుర్తించవచ్చు




## వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** చోరీకి గురైనా, పోయిన సెల్‌ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సీఈఐఆర్ ఎంతగానో ఉపయోగపడుతుందని వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి తెలిపారు. గురువారం రూరల్ పోలీస్‌స్టేషన్లో ఇటీవల చోరీకి గురైన సెల్‌ఫోన్‌ను సింగాయపల్లి తాండాకు చెందిన దివాకర్ కు అందజేశారు.సెల్‌ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సిఈఐ ఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని అన్నారు.

# విద్యార్థిని కొట్టిన సంఘటనపై విచారణ జరిపించాలని వినతి




**అగ్నిధార న్యూస్,( రామగుండం):** ఎన్ టి పి సి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో నాలుగవ తరగతి విద్యార్థిని కొట్టిన ఘటనపై విచారణ జరిపించాలని టిఎన్ఎస్ఎఫ్ పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు ఎండి వాజిద్ రామగుండం ఎంఈఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18 వ తారీకు కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో 4వ తరగతి చదువుతున్న హారికర్ హర్ష విద్యార్థి ని టీచర్ కొట్టడం వలన విద్యార్థిని అనారోగ్యానికి గురి కావడం జరిగిందని ఆవేదన చెందారు. ఈ సంఘటనపై పూర్తి విచారణ జరిపి ఆ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారిని కోరారు

# ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబానికి పరామర్శ,

### ఆర్థిక సహాయం అందజేత

### ఎమ్మెల్యే సతీమణి మనాలి మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** అంతర్గాం మండలం మద్దిరాల గ్రామంలో మాటేటి శంకర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల కోఆర్డినేటర్ గాదె సుధాకర్ ద్వారా రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి రాజ్ ఠాకూర్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి , సంతాపం తెలిపి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు ఆడపిల్లలు 6 సం"లు 9 సంవత్సరాల వయసు గల వారు ఉన్నారు. వారికి ఆర్థిక సహాయం అందజేసి వారి పిల్లల చదువుల విషయంలో గానీ, మృతుడి భార్యకు ఉపాధి విషయంలో గానీ అన్ని విధాలుగా అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు వారి నివాసంలో గురువారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి అభిమానుల మధ్యన కేక్ కట్ చేసి శాలువాలతో సన్మానించి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# గ్యార్మి షరీఫ్ సందర్భంగా అన్నా దాన కార్యక్రమం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో గ్యార్మి షరీఫ్ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కుల మత లకు అతీతంగా గ్యార్మీ పండుగ జరుపుకోవడం సంతోషకరమైన విషయం అని గ్రామ పెద్దలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు దేశం అల్వాల్ రెడ్డి, వట్టేపు కృష్ణయ్య, సునీత వెంకట్ రెడ్డి,జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ నిజాముద్దీన్, రైతు సమన్వయ మాజీ అధ్యక్షుడు తలసాని కృష్ణారెడ్డి, మజీద్ కమిటీ అధ్యక్షుడు ఖజమైనోద్దీన్,తాజుద్దీన్, దస్తగిరి,నిజాం సర్కార్,జహంగీర్,ఖాదర్,షరీఫ్,మాజీ వార్డు సభ్యులు సుధాకర్ రెడ్డి,గౌసుద్దీన్,దున్న భాస్కర్, సిద్ధిఖీ,ఖాజా, ఆంజాద్ అలి, నామని రామకృష్ణ,రహీమ్,యాకూబ్,సలీం,భాస్కర్ రెడ్డి, అబ్జాల్,జహంగీర్, జామల్,మహబూబ్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# స్కిల్ డెవలప్మెంట్ పార్లమెంట్ కమిటీ సభ్యులుగా డాక్టర్ మల్లు రవి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** భారత పార్లమెంటరీ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన స్కిల్ డెవలప్మెంట్ పార్లమెంటరీ కమిటీ సభ్యులుగా నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి డాక్టర్ కడియం కావ్య ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మన రాష్ట్రములో స్కిల్ డెవలప్మెంట్ కోసం తమ వంతు ప్రయత్నం చేస్తామని మల్లు రవి తెలిపారు.

# ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేత



**అగ్ని ధార న్యూస్ (ఆమనగల్లు):** ఆమనగల్లు పట్టణ కేంద్రంలో ఆర్డీవో, ఆర్టీవో, సబ్ రిజిస్టర్, సబ్ ట్రెజరీ, ఏసీపి కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. అనంతరం వారు మాట్లాడుతూ నాలుగు మండలాలకు ప్రధాన కేంద్రంగా ఉన్న ఆమనగల్లు మండల కేంద్రంలో ఆర్డీవో, ఆర్టీవో, సబ్ రిజిస్టర్, సబ్ ట్రెజరీ, ఏసీపి కార్యాలయాలు లేకపోవడంతో కందుకూరు వెళ్లేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ మేరకు ఆమనగల్లులో తక్షణమే ఏర్పాటు చేయాలని కోరుతూ కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి వారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ జక్కు అనంత రెడ్డి, కేవిఎస్ఆర్ సేవాదళం అధ్యక్షులు మెకానిక్ బాబా, విజయ్ రాథోడ్, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణను సద్వినియోగం చేసుకోండి.

### ఎ.పి.ఎ: జి.ఎం.కొప్పుల వెంకటేశ్వర్లు



**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు.సింగరేణిలో విధులు నిర్వహిస్తూ వివిధ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగుల డిపెండెంట్ లకు కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులను ఇటీవల జారీ చేయడం జరిగినది. అందులో 31 మంది అభ్యర్థులకు మరియు సింగరేణి సంస్థ లో విధులు నిర్వహిస్తూ వివిధ కారణాలతో డిస్మిస్ అయి, తిరిగి బదిలీ వర్కర్లుగా నియమితులైన 11 మందికి స్థానిక ఎం.వి.టి.సి.లో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అట్టి అభ్యర్థులతో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు గురువారం సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం అదృష్టమని, సంస్థ ఇచ్చేటటువంటి శిక్షణ ను సద్వినియోగం చేసుకొని, ఉద్యోగంలో చేరిన తరువాత క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని అన్నారు.అంతే కాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా విధి నిర్వహణలో ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ భద్రతతో విధులు నిర్వహిం చాలని, ఎం.వి.టీ.సి శిక్షణ పూర్తయిన వెంటనే ఇచ్చిన గడువులోపు విధులలో చేరాలని అన్నారు .సింగరేణి సంస్థ లో ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించడానికి ప్రస్తుతం చాలా అవకాశాలు ఉన్నందున దీనిని సద్వినియోగం చేసుకొని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు.సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసమే కాకుండా వారి కుటుంబ సభ్యుల కోసం కూడా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. కావున ప్రతి ఉద్యోగి సింగరేణి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటుజీఎం బి.సత్యనారాయణ, ఎం.వి.టి.సి. మేనేజర్ మల్లన్న, డి.ఎస్.ఇ. శ్రీనివాస్, బోధకుడు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### రామగుండం ఎమ్మెల్యేకు వినతి -

### సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్



**అగ్నిధార న్యూస్ ( రామగుండం) :** అక్రిడేషన్ తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్లు లేదా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డిజెఎఫ్) పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ను వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు తప్పకుండా ఇండ్ల స్థలాలను అందజేస్తానని, ఒకవేళ ఎవరికైనా రానిపక్షంలో ప్రత్యేక కోటాలో ఒక సంవత్సరం స్థలాన్ని, ఇంకో సంవత్సరం అందుకు కావలసిన ఆర్థిక సహాయాన్ని అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి కుమార్, ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు పోలు దాసరి రజిత, వైస్ ప్రెసిడెంట్ మాతంగి శివరాజ్, జాయింట్ సెక్రెటరీ మహంకాళి సంపత్, కార్యదర్శి పోతుల జాన్, సమన్వయ కమిటీ చైర్మన్ తాండ్ర శ్రీనివాస్, రామగుండం మండల అధ్యక్షుడు మామిడి స్వామి, ప్రచార కార్యదర్శి కన్నం అవినాష్, రామగుండం మండల ప్రధాన కార్యదర్శి జెషు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు పరిశీలన

### మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి పట్టణలోని 18 వ వార్డు లో అండర్ డ్రైనేజీ లేనందు వలన, వర్షాలు కురిసినప్పుడు మురుగు నీరు ఇండ్లలోకి వస్తున్నావి అని కాలనీ వాసులు ఎన్నిసార్లు మున్సిపాలిటీ అధికారులకు వినతిపత్రం ఇచ్చిన పట్టించుకోలేదన్నారు.సమస్యను మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి నిధుల నుండి రూ. 20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,పరిశీలించడం జరిగింది . ఈ సందర్భంగా కౌన్సిలర్ చందన శ్రీధర్ రెడ్డి పనులను పరిశీలించి పనులను నాణ్యతగా చేపట్టాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేకు కటింగ్ చేసి శాలువాలతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ షానవాజ్ ఖాన్, నాయకులు వర్కల భాస్కర్ రెడ్డి, జిల్లెల్ల రాములు,రేష్మ బేగం ,రమాకాంత్ రెడ్డి, రాం పర్వతాలు, జమ్ముల శ్రీకాంత్, శ్రీధర్ రెడ్డి, వంశీ, అనిల్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, అధికారులు ఉన్నారు

# ఉపాధ్యాయురాలికి ఘనంగా వీడ్కోలు



**అగ్నిధార న్యూస్"( సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం లోని అల్లాపూర్ గ్రామములో ప్రాథమిక పాఠశాలలో గత పది సంవత్సరాల నుండి పనిచేసి బదిలీ పై గన్నారం పాఠశాల కు వెళ్లిన ఉపాధ్యాయురాలు సాహినిత సాయి కి గ్రామ మాజీ సర్పంచ్ ప్రవీణ్,గ్రామ పెద్దలు, పిల్లలు ఘనంగా సన్మానం చేసి వీడ్కోలు పలకడం జరిగింది మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ద తో విద్యా, బుద్ధులు నేర్పి విద్యార్థుల ఎదుగుదలకు కృషి చేసిన ఉపాధ్యాయురాలిని అభినందించడం జరిగింది.ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ ఇంత చక్కటి పాఠశాల నుండి వెళ్లడం బాధగా ఉన్నా ఉద్యోగ ధర్మం తప్పదు అన్నారు.నాకు సహకరించిన మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్ కి గ్రామ పెద్దలకు ధన్యవాదములు తెలపడం జరిగింది.పిల్లలు మీరు బాగా చదువుకొని ప్రయోజకులు కావాలని పిల్లలను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు శుభన్ పంచాయతీ కార్యదర్శి హన్మంతు , మాజీ ఉపసర్పంచ్ రవి నాయకులు ,అశోక్ బాబు రావు ,మచ్చందర్ పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి




### జిల్లా అడిషనల్ కలెక్టర్ జి.వి.శ్యాం ప్రసాద్ లాల్

**అగ్నిధార న్యూస్ కామన్పూర్ :** కమాన్ పూర్ మండల తహశీల్దార్ కార్యాలయాన్ని పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ జి.వి.శ్యాం ప్రసాద్ లాల్ (రెవెన్యూ) ఆకస్మిక తనిఖీ చేసి తహశీల్దార్ యం.వాసంతి ని మండలం లో గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆన్ లైన్ నందు వచ్చే ధరణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి అని, కుల,నివాస, ఆదాయ ధృవీకరణ పత్రాలు ఎప్పటికప్పుడు జారీ చేయాలనీ, ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి అని, ప్రజా సమస్యలను పరిష్కరించాలి అని సూచించినారు. తహశీల్దార్ యం.వాసంతి, నాయబ్ తహశీల్దార్ రాజేంద్ర ప్రసాద్, సీనియర్ సహాయకులు సతీష్ జూనియర్ సహాయకులు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30న పౌరహక్కుల దినోత్సవం..!

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండలమలోని జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ముల్కలపల్లి గ్రామము ఎస్సీ కాలనీలో ఈ నెల 30న ఉదయం 11 గంటలకు షెడ్యుల్డ్ కులములు, షెడ్యుల్డ్ తెగల జాతులపై అంటరానితనం నిర్మూలన దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ వాసంతి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇట్టి కార్యక్రమములో షెడ్యుల్డ్ తెగల జాతులపై గ్రామము లో అంటరానితనం, దేవాలయము లోనికి ప్రవేశము, హెూటల్ లలో రెండు గ్లాసుల పద్ధతి, ప్రభుత్వ కొళాయిల వద్ద ఏవేని అస్పృశ్యత మొదలగు, వాటిని నిర్మూలించుటకు పౌర హక్కుల దినోత్సవము జరుపబడును అని తెలియజేశారు.

# చెక్కుల పంపిణి





### సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్.

### పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ.

### ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి:** పెద్దపల్లి పట్టణంలోని ఆర్ కే గార్డెన్స్ లో సిఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం రోజున పెద్దపల్లి నియోజకవర్గనికి చెందిన వివిధ ప్రాంతాలకు చెందిన 301 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ 80,58,000 /- (ఎనబై లక్షల యాభై ఎనమిది వేల ) విలువగల చెక్కులు పంపిణి...

అనంతరం,పెద్దపల్లి మండలం,పట్టణానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ 115 మంది లబ్ధిదారులకు 1,15,13,340 /- ( ఒక కోటి పదిహేను లక్షల పదమూడు వేల ముడు వందల నలభై) రూపాయల విలువ గల చెక్కులను స్థానిక నాయకులలు, అధికారులతొ కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు పంపిణి చేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ...పెద్దపల్లి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు నేను శాసనసభ్యుడిగా గెలిచినప్పటినుండి 1800 పైగా చెక్కులను ఇవ్వడం జరిగింది. గురువారం పెద్దపల్లి మండలం,పట్టణంలో 115 మందికి కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణి చేయడం జరిగింది అన్నారు. ఈ 10 మాసలల్లో, వివాహ అయిన 500 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను అందించడం జరిగింది..అదేవిదంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను నేను శాసనసభ్యుడిగా గెలిచిన నుండి ఇప్పటివరకు సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న 1800 మంది పేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేయడం జరిగింది అని తెలిపారు.సిఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకునేవారు పెద్దపల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు...గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ లో అవినీతి జరిగిందనే ఉద్దేశంతో ఆన్లైన్ సిస్టంలో దరఖాస్తు చేయడం జరుగుతుంది...ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ తుక్కుగూడ బహిరంగ సభలో 6 గ్యారంటీలను ప్రకటించడం జరిగింది..పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి మీరంతా ఆశీర్వాదించడం జరిగింది..ఆనాడు నేను కూడా నియోజకవర్గంలో సంవత్సర కాలం ముందునుండి గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఇంటి ఇంటికి విజ్జన్న అనే కార్యక్రమంతోని నియోజకవర్గంలో 80 శాతం గ్రామాలను తిరగడం జరిగింది. చాలా సమస్యలు ప్రజలందరూ నా దృష్టికి తీసుకురావడం జరిగింది.ప్రధానమైన సమస్య రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు లో వడ్లు కటింగ్ కావడం జరుగుతుందాని క్వింటలకు 15 కిలో కటింగ్ చేస్తున్నారు అని ప్రతి రైతు సోదరులు సోదరిమానులందరు నా దృష్టికి తీసుకురావడం జరిగింది.ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వడ్ల కటింగ్ లేకుండా చేయడం జరిగింది అన్నారు.. ఎన్ని రోజులు,సంవత్సరాలు ఎమ్మెల్యే గా ఉంటే అన్ని రోజులు ఏ రైతుకు గాని గింజ కటింగ్ లేకుండా చూసే బాధ్యత నాది అని తెలిపారు...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే 70 శాతం పైగా రైతులకు రుణమాఫీ చేశామని తెలిపారు.గతంలో వారి ప్రభుత్వ హయంలో రైస్ మిల్లర్లతో కుమ్మక్కై క్వింటాలకు 10 నుండి 20 కిలోల వడ్ల కటింగ్ చేసిన బిఆర్ఎస్ నాయకులు ఏ ముఖం పెట్టుకొని రైతుల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి, మోసం చేసి, పారిపోయే పార్టీ కాదని, ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేస్తామని, రైతు భరోసాను అందిస్తామని, సన్న వడ్లకు ఈ సీజన్ నుండే ?500 /-రూపాయల బోనస్ చెల్లిస్తామని స్పష్టం చేశారు.బిఆర్ఎస్ పార్టీ అంటేనే అబద్ధాల పార్టీ అని అన్నారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ ఈర్ల స్వరూప, కౌన్సిలర్లు నూగిళ్ళ మల్లయ్య, భూత గడ్డ సంపత్, పి ఎస్ సి ఎస్ చైర్ పర్సన్స్, నరసింహారెడ్డి,సంపత్, నాయకులు సారయ్య గౌడ్, ప్రకాష్ రావు, చెరుకు సుధాకర్ రెడ్డి, మహేందర్, రామ్మూర్తి, సదయ్య, అధికారులు, నాయకులు, కార్యకర్తలు వివిధ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అన్యాయం జరగనివ్వను.





### ధాన్యం కొనుగోలు లో కోతలు విధిస్తే సహించేది లేదు..

### అధికారులు దృష్టి సారించాలి..

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు.

**అగ్నిధారన్యూస్, పెద్దపల్లి:** గురువారం రోజున పెద్దపల్లి పట్టణంలోనీ వ్యవసాయ మార్కెట్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, అధికారులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ... ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం ధాన్యం కోతలు లేకుండా చూస్తానన్నారు. ప్రస్తుత సీజన్ వడ్లను కొనుగోలు సందర్భంగా ఎక్కడైనా కటింగ్ చేస్తే తాను అక్కడికి వెళతాను అన్నారు. సన్న రకాల ధాన్యానికి క్వింటాలకు రూ.500 బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వడ్ల కటింగ్ పేరున కట్ చేస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సన్న రకం వడ్ల విషయంలో ఎలాంటి సందేహాలకు తావివ్వకూడదని, పరిమితం లేకుండా ఎన్ని క్వింటాళ్ల సన్న వడ్లు అమ్మినప్పటికీ అమ్మిన మొత్తానికి వారికి బోనస్ చెల్లించడం జరుగుతుందని స్పష్టం చేశారు. గతంలో రుణమాఫీ చేయని బీఆర్ఎస్ పార్టీ నేతలు రైతుల్లో కావాలని అపోహలు సృష్టిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతులకు ఏమాత్రం అన్యాయం జరగకుండా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, రైతు ప్రభుత్వంగా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఏమాత్రం అన్యాయం జరిగిన తాను ముందుండి రైతుల పక్షాన నిలబడతానని భరోసా ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ వారి 21వ అఖిల భారత పశుగనన తెలంగాణ వారి వాల్ పోస్టర్ ను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అధికారులు పట్టణ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం రైతులకు అన్యాయం జరగనివ్వను

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు**



**పెద్దపల్లి :** తాను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం రైతులకు అన్యాయం జరగనివ్వనని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మార్కెట్ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం ధాన్యం కోతలు అనే పదానికీ తావు ఇవ్వనని స్పష్టం చేశారు. ప్రస్తుత సీజన్ వడ్లను కొనుగోలు సందర్భంగా ఎక్కడైనా కటింగ్ చేస్తే తాను అక్కడికి వచ్చి వాలుతానని, సన్న రకాల ధాన్యానికి క్వింటాలకు రూ.500 బోనస్ చెల్లించడం జరుగుతుంద న్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వడ్ల కటింగ్ పేరున కట్ చేస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సన్న రకం వడ్ల విషయంలో ఎలాంటి సందేహాలకు తావివ్వకూడదని, పరిమితం లేకుండా ఎన్ని క్వింటాళ్ల సన్న వడ్లు అమ్మినప్పటికీ అమ్మిన మొత్తానికి వారికి బోనస్ చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో రుణమాఫీ చేయని బీఆర్ఎస్ పార్టీ నేతలు రైతుల్లో కావాలని అపోహలు సృష్టిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతులకు ఏమాత్రం అన్యాయం జరగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, రైతు ప్రభుత్వ పరంగా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఏమాత్రం అన్యాయం జరిగినా తాను ముందుండి రైతుల పక్షాన నిలబడతానని భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే రాష్ట్ర పశుసంవర్ధక శాఖ వారి 21వ అఖిల భారత పశుగణన వాల్ పోస్టర్ ను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అధికారుల, పట్టణ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్జిఎఫ్ రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థులు



**మంథని :** ఫుట్బాల్ క్రీడ విశ్వ క్రీడ అని, ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందినదని ఈ క్రీడలో పాల్గొనడానికి చాలామంది ఆసక్తి చూపుతానని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా ఆయన హాజరైయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అతి పురాతనమైన క్రీడా ఫుట్బాల్ అని, ప్రతి ఒక్క విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి ప్రదర్శించడమే కాకుండా వాటిలో పాల్గొని పెంపొందించుకొని విజయవకాశాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో విశ్వాసం నింపడానికి, క్రీడల పట్ల దృష్టి మళ్లించడానికి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేస్తూ వారికి అన్ని రకాలుగా చేయూతనిస్తున్నామని చెప్పారు. ఇటీవల కాలంలో గోదావరిఖనిలో నిర్వహించినటువంటి జోనల్ స్థాయి ఎస్.జి.యఫ్ అండర్ 14 ఫట్బాల్ ఎంపిక పోటీలలో పాఠశాలకు చెందిన యన్. నిశితల్, 8తరగతి, డి. సహస్రరెడ్డి, 9వ తరగతి, యం.డి ముక్రామ్, 8వ తరగతి, హేమంత్, 9 వ తరగతి లు అసమాన ప్రతిభను కనబరచడమే కాకుండా త్వరలో మహబూబ్ నగర్ లో నిర్వహించబోయే ఎస్.జి.ఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవడం చాలా గొప్ప విషయం అని చెప్పారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన సందర్భంగా విద్యార్థులకు పుష్పగుచ్ఛాలతో పాటు అర్హత పత్రాలను అందజేసి భవిష్యత్తులో నిర్వహించబోయే మరిన్ని పోటీలలో అత్యుత్తమ ప్రతిభను చాటి ఘనవిజయాల వైపు ప్రయాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వం పొందడం భారతీయులు గర్వించదగ్గ విషయం



**మంథని :** ఐక్యరాజ్య సమితిలో భారత దేశం శాశ్వత సభ్యత్వం పొందడం భారతీయులందరు గర్వించదగ్గ విషయమని బీజేపీ నాయకులు సత్యప్రకాశ్, సబ్బని సంతోష్లు అన్నారు. మంథనిలోని ప్రెస్ క్లబ్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 65 ఏళ్లు అధికారంలో ఉన్నా ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వం కోసం ఏనాడు ఆలోచన చేయలేదన్నారు. ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వం రాక పోవడానికి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తన బలమైన ధోరణి వినిపించక పోవడమేనన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ కేవలం 10 సంవత్సరాల కాలంలో ఐక్యరాజ్య సమితి శాశ్వత సభ్యత్వాన్ని భారతదేశానికి దక్కించిందన్నారు. ఇందుకు ప్రధాని మోదీ పాలన, ధౌత్యమే కారణమన్నారు. ప్రపంచ దేశాలను ధౌత్య సంబంధాలతో ఒప్పించి మెప్పించి శాశ్వత సభ్యత్వాన్ని తీసుకువచ్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీదన్నారు. ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలు బాగుండాలని, సుఖః సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించేది భారతదేశమని యావత్ ప్రపంచమే గ్రహించిందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ దేశాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు రానున్న రోజుల్లో యుద్ధాలు రాకుండా సైతం మోదీ చర్యలు తీసుకుంటారన్నారు. బీజేపీ పాలనతో దేశం రానున్న రోజుల్లో సూపర్ పవర్ దేశంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బోగోజు శ్రీనివాస్, రాపర్తి సంతోష్, చిలువేరి సతీష్, రమేష్, లక్ష్మణ్, శంకర్, అశోక్లు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు స్ఫూర్తివంతం.

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**రాజన్న సిరిసిల్ల :** పోలీస్ అమరవీరుల సంస్కరణలో భాగంగా అన్ని పోలీస్ స్టేషన్స్ పరిధిలో విద్యార్థులకు ఓపెన్ హౌస్ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ ఫ్లాగ్ డే, కార్యక్రమాల్లో భాగంగా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన జిల్లా ఎస్పీ. ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు పోలీసు చట్టాలు,కేసుల చెదన,నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ఉపయోగాలు,డాగ్ బాంబ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్,ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలు, మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం ఏర్పాటయిన షీ టీం, భరోసా సెంటర్, సైబర్ నేరాలు, పోలీస్ శాఖలో ఉపయోగిస్తూన్నా ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం, పోలీస్ స్టేషన్ పని తీరు, డయల్100 గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా వారి త్యాగాలను స్మరిస్తూ జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్స్ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించి పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వివిధ అంశాలపై విధ్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగహన పెంచుకోవాలని, విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏవిధంగా ఉపయోగపడుతుంది, పోలీస్ స్టేషన్ పని తీరు పోలీస్ అధికారులు, సిబ్బంది విధులు ఏవిధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అందు కోసం స్టాల్స్ ను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగహన కల్పించడం జరిగిందని తెలిపారు.

ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐ కృష్ణ, ఆర్ఐ లు యాదగిరి, రమేష్,మధుకర్, ఆర్.ఎస్ఐ సాయికిరణ్, సిబ్బంది విద్యార్థులు ఉన్నారు.



## వైజాగ్‌కి కళ్యాణ్ రామ్

డెవిల్ సక్సెస్ తర్వాత ఫుల్ జోష్‌లో ఉన్నాడు నందమూరి కళ్యాణ్‌రామ్ ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా ప్రాజెక్ట్ ఎన్‌కేఆర్21. యాక్షన్ జోనర్‌లో వస్తున్న ఈ సినిమాతో ప్రదీప్ చిలుకూరి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. అశోక క్రియేషన్స్ తెరకెక్కిస్తోంది. అలా ఎలా సినిమాతో ఎంట్రీ ఇచ్చిన అశోక క్రియేషన్స్‌కు ఇది రెండో సినిమా. అశోక్ వర్ధన్ ముప్ప, సునిల్ బలుసు, ఎన్టీఆర్ ఆర్ట్స్‌తో కలిసి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి కల్యాణ్ రామ్ ఫస్ట్ లుక్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి మేకర్స్ షూటింగ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా షూటింగ్ కోసం టీమ్ అంతా వైజాగ్ వెళ్లినట్లు ప్రకటించింది.





## డిసెంబర్ 05న ‘పుష్ప 2’

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఫ్యాన్స్‌కు క్రేజీ అప్‌డేట్ వచ్చింది. బన్నీ ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. ‘పుష్ప ది రూల్’ చిత్రం డిసెంబర్ 05న విడుదల కాబోతున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈరోజు పుష్ప 2 టీమ్ భారీ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇక ఈ ప్రెస్ మీట్ ఇండియాలోని పుష్ప విడుదలయ్యే అన్ని రాష్ట్రాల నుంచి నిర్మాతలతో పాటు డిస్ట్రిబ్యూటర్స్ హాజరయ్యారు. ఇక ఈ ప్రెస్ మీట్‌లోనే పుష్ప 2 అఫీషియల్ విడుదల తేదీని ప్రకటించారు. దీంతో చెప్పినరోజు కంటే ఒకరోజు ముందే వస్తుండటంతో ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు. అల్లు అర్జున్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో రష్మిక కథానాయికగా నటిస్తుంది. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఫహద్ ఫాజిల్, సునీల్, అనసూయ, జగదీశ్ ప్రతాప్, ధనుంజయ కీలక పాత్రలు పోషిస్తున్నారు. రూ.500 కోట్ల భారీ బడ్జెట్‌తో మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి.

## గేమ్ ఛేంజర్ టీజర్ టైం ఫిక్సయినట్టేనా?

గ్లోబల్ స్టార్ రాంచరణ్ వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న గేమ్‌ఛేంజర్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు సుందరి అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ మూవీ నుంచి ఇప్పటికే జరగండి జరగండి, రా మచ్చా మచ్చా సాంగ్స్ విడుదలవగా నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. రాంచరణ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న టీజర్ లాంచ్ టైం రానే వచ్చిందా.. అంటే నెట్టింట రౌండప్ చేస్తున్న కథనాలు అవుననే అంటున్నాయి. గేమ్ ఛేంజర్ టీజర్ టీజర్ అనౌన్స్‌మెంట్ ఈ వీకెండ్‌లో ఉండబోతుందన్న అప్‌డేట్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండగా.. శంకర్ అండ్ రాంచరణ్ టీం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. గేమ్ ఛేంజర్ చిత్రాన్ని 2024 డిసెంబర్ 20న విడుదల చేయనున్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో రాబోతున్న ఈ చిత్రంలో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. గేమ్ ఛేంజర్‌లో కథానుగుణంగా రాంచరణ్ తండ్రీ కొడుకులుగా కనిపించబోతున్నాడట. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్నారు. ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



## పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాంకు శివకార్తికేయన్ అమరన్ స్ట్రీమింగ్ రైట్స్

కోలీవుడ్ స్టార్ యాక్టర్ శివకార్తికేయన్ నటిస్తోన్న తాజా చిత్రాల్లో ఒకటి అమరన్ మేజర్ ముకుంద్ జీవితంలోని పలు కోణాలను ఆవిష్కరిస్తూ తెరకెక్కుతున్న ఈ సినిమాలో శివకార్తికేయన్ మేజర్ ముకుంద్ పాత్రలో నటిస్తున్నాడు. సాయిపల్లవి మేజర్ ముకుంద్ సతీమణి ఇందు రెబెకా వర్గీస్ పాత్ర పోషిస్తోంది. ఈ చిత్రం అక్టోబర్ 31న తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇటీవలే విడుదల చేసిన ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. కాగా విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ అందించారు మేకర్స్. పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్ ఫ్లిక్స్ స్ట్రీమింగ్ రైట్స్‌ను కొనుగోలు చేసింది. భారీ మొత్తానికి స్ట్రీమింగ్ రైట్స్‌ను కొనుగోలు చేసినట్టు ఇన్‌సైడ్ టాక్. వస్తున్న ఈ మూవీకి రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే అమరన్ నుంచి జీవీ ప్రకాశ్ కుమార్ కంపోజిషన్ చేసిన  పాటలకు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ చిత్రంలో విశ్వరూపం ఫేం రాహుల్ బోస్ విలన్‌గా నటిస్తున్నాడు.

## ప్రభాస్ రాజాసాబ్ మోషన్ పోస్టర్‌కు సూపర్ క్రేజ్

గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ అభిమానులు, మూవీ లవర్స్ ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న చిత్రం రాజాసాబ్ హార్రర్ కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని మారుతి డైరెక్ట్ చేస్తున్నాడు. ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా రాజాసాబ్ పోస్టర్ విడుదల చేశారని తెలిసిందే. రాజసం ఆయన బ్లడ్‌లోనే ఉంది. వివాదరహితుడైన పాలనాదక్షుడు 2025 ఏప్రిల్ 10న వస్తున్నాడు.. అంటూ విడుదల చేసిన మోషన్ పోస్టర్‌లో రాజసం ఉట్టి పడే రాయల్ లుక్‌లో కొంచెం చమత్కారంగా, కొంచెం భయానకంగా కనిపిస్తున్న రాజాసాబ్ స్టిల్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. రాజాసాబ్ మోషన్ పోస్టర్ రికార్డ్ బ్రేకింగ్ వ్యూస్‌తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. యూట్యూబ్‌లో విడుదలైన 24 గంటల్లో 8.3 మిలియన్ల వ్యూస్ రాబట్టి నంబర్ 1 స్థానంలో ట్రెండింగ్‌లో నిలుస్తోంది. ప్రభాస్ మేనియా ఎలా ఉందో ఈ ఒక్క అప్‌డేట్‌తో అర్థమవుతోంది. రాజాసాబ్‌లో మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్ ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే షేర్ చేసిన రాజాసాబ్ గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతున్న సీన్లు అభిమానుల్లో జోష్ నింపుతున్నాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.




Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed  at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli  Pin co.505172  State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com